www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 317 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Saturday, February,28,2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00



## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట

**రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!**

- పెండింగ్ బకాయిల విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు
- విడతల వారీగా బకాయిల చెల్లింపు ప్రక్రియ షురూ
- గ్రామ పంచాయతీలకు సైతం రూ. 389 కోట్ల నిధులు

హైదరాబాద్,: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ. 745 కోట్ల నిధుల ను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేశారు. ఉద్యోగ సంఘాలతో గతంలో జరిపిన చర్చల సందర్భంగా.. పెండింగ్ బకాయిలను విడతల వారీగా క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా ఈ భారీ మొత్తాన్ని కేటాయించిం ది. జీతాలు, పెన్షన్లు మరియు ఇతర అలవెన్సుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యో గులకు ఈ నిర్ణయంతో పెద్ద ఉపశమనం లభించినట్లయింది.



## ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

- కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి27 : ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసిన ట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది.



## ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ

**అక్రమ వలసదారుల తరలింపును తప్పుబట్టిన ఫెడరల్ కోర్టు**

వాషింగ్టన్,: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ వలసదారులను ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది. ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బ్రియాన్ మర్ఫీ ఈ మేరకు తీర్పు వెలువరించారు. అధికారం చేపట్టినది మొదలు అక్రమ వలసదారులపై ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ క్రమంలో వలసదారులను యూఎస్ నుంచి గ్వాటెమాలా, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. ఆ వలసదారులు దీనిపై కోర్టులో దావా వేయగా, తాజాగా న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయముంది




## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

**పరిశీలనలో ఉందన్న ఎన్నికల సంఘం చైర్మన్**

చెన్నై, ఫిబ్రవరి27 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ పక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ పక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు.



## ప్రధాని మోదీ నుంచి ఆశీస్సులు తీసుకున్న 'విరోష్'

- మార్చి 4న హైదరాబాద్ 'తాజ్ కృష్ణ'లో గ్రాండ్ రిసెప్షన్
- ఆ వేడుకకు ప్రధానిని ఆహ్వానించిన విజయ్, రష్మిక

ఢిల్లీ,:రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో టాలీవుడ్ యాక్టర్లు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. వివాహ బంధంలోకి అడుగుపెట్టడానికి ముందే ఈ జంట ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లూ గోప్యంగా ఉన్న ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను తాజాగా విజయ్ టీమ్ విడుదల చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు..

**పోలీసుల అదుపులో అనుమానితులు**

గద్వాల: గద్వాల మండలంలోని జిల్లెడ బండ గ్రామంలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులు జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాలికను వేధింపులకు గురిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో పోలీసులు తక్షణమే స్పందించారు. ఈ కేసులో అనుమానితులుగా భావిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.





## ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చిట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

హైదరాబాద్ : ఢిల్లీ మద్యం విధానం కేసులో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. సరైన సాక్ష్యాధారాలు లేవంటూ కోర్టు ఆమెతో పాటు కేసులో అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని తన నివాసం వద్ద కవిత మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సత్యమేవ జయతే. మేము ముందు నుండి కూడా తెలంగాణ ప్రజలకు చెపుతున్నట్టుగానే కేసులోని అందరినీ నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. న్యాయ వ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకం వమ్ముకాలేదు. రాజకీయ కక్షలో భాగంగా నాపై పెట్టిన కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తానని నేను చెప్పాను. చెప్పిన విధంగానే ఈరోజు జరిగింది. లిక్కర్ కేసు ఒక రాజకీయ కుట్ర. రాజకీయ కారణాలతోనే నాపై కేసు పెట్టారు.




## పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?

- పెంచితే ఖజానాపై భారీగా భారం
- పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు
- మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం


హైదరాబాద్, : ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆర్ఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసర మవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్ లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయి ంపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫించన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు.



## గులాబి అధినేత కేసీఆర్ క్షేత్రస్థాయిపై దృష్టి

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో పదిహేనేళ్ల పాటు తిరుగులేని శక్తిగా వెలిగిన భారత్ రాష్ట్ర సమితి ఇప్పుడు తిరిగి పూర్వ వైభవం కోసం నిశ్శబ్దంగా పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత కొంతకాలం మౌనంగా ఉన్న అధినేత కేసీఆర్, ఇప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సరికొత్త వ్యూహాలను అమలు చేయనున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కార్యకర్తల్లో నెలకొన్న నైరాశ్యాన్ని పోగొట్టడంపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారించారు. నియోజకవర్గాల వారీగా కీలక నేతలతో టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగిస్తూనే, ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ప్రత్యేక బృందాలను సిద్ధం చేశారు.రాజకీయాలు వేగంగా మారుతున్నా కేసీఆర్ ఏమాత్రం తొందరపడకుండా వ్యవహరిస్తున్నారు. వెళ్లే వారిని అడ్డుకోకుండా, మిగిలి ఉన్న నిబద్ధత గల నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పదవుల కోసం పార్టీ మారే వారితో పోలిస్తే, సిద్ధాంతం కోసం నిలబడే వారే పార్టీకి అసలైన బలమని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ద్వితీయ శ్రేణి నాయకత్వానికి పెద్దపీట వేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తున్నారు.

# చెన్నకేశవస్వామి తాత్కాలిక ఉత్సవ కమిటీ ఏర్పాటు



ప్రజా దర్బార్ చింతకాని ఫిబ్రవరి 27..(ప్రతినిధి) చింతకాని గ్రామం శ్రీ భూ నీల సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు గౌరవ కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు ఫెస్టివల్ కమిటీ ని ఆర్ సమత శ్రీయుత పరిశీలకులు ఖమ్మం విభాగం వారి పర్యవేక్షణలో ఆలయ నిర్వహణాధికారి సి హెచ్ రామకోటేశ్వర రావు గారి అధ్యక్షతన ఉత్తర్వులు అందచేయడం జరిగింది..చైర్మన్ గా యండపల్లి శ్రీనివాసరావు కమిటీ సభ్యులుగా కొమ్మిని రామారావు,కొడవకంటి రాంబాబు,పెదగౌండ్ల వెంకటనారాయణ,బండి తిరుపతయ్య,తూము బిక్షం పగిడిపల్లి నవత సభ్యులగా కమిషనర్ గారి ఉత్తర్వులు అనుసరించి సభ్యులను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఏవో చుండూరూ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలను ఎన్నుకోబడిన కమిటీతో పాటు గ్రామ స్థల సహకారం తీసుకొని అందరూ సమన్వయంతో పనిచేసి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని అని కోరారు,ఈయొక్క కా ర్యక్రమం లో ఆలయ నిర్వహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు ,జూనియర్ అసిస్టెంట్ నాగరాజుఆలయ అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు, గోపీకృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది , నాగార్జున, రామారావు మరియు మాజీ ఆలయ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు మరియు మాజీ చైర్మన్లు పొనుగోటి రత్నాకర్, జలగబోయిన కృష్ణ, ఆకుల చంద్రయ్య, పొట్ల నరసింహారావు, బండి కిషోర్, బండి ప్రసాద్, తూము ప్రభాకర్, తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

# వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 108, 102, 1962 వాహనాలపై ఆకస్మిక తనిఖీలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ:, ఫిబ్రవరి 27, ప్రజాదర్బార్ : వేములవాడ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిలిపి ఉంచిన 108 అత్యవసర అంబులెన్స్, 102 అమ్మఒడి వాహనం, 1962 సంచార పశు వైద్యశాల వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్ కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల్లో అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులకు అందించే మందులు, ప్రథమ చికిత్స పరికరాల పనితీరు, ఆక్సిజన్ నిల్వలు, వాహన రికార్డులను పరిశీలించారు. అన్ని సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొంటూ వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అదనంగా, వాహనాల కిలోమీటర్లు ప్రతిలీటరు (కేఎంపీఎల్) పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాలలో ఏవైనా సాంకేతిక లేదా మెకానికల్ సమస్యలు తలెత్తిన వెంటనే జిల్లా మేనేజర్‌కు తెలియజేసి, గోల్డెన్ అవర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. 24 గంటల పాటు ప్రజలకు అందుబా టులో ఉండి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది మనావత్, బైరి ప్రవీణ్, మదన్, రాజు, బరిగే లక్ష్మణ్, ప్రశాంత్, రాజశేఖర్, సతీష్, అనిల్, ప్రవీణ్, ప్రశాంత్, సాగర్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి-సంక్షేమ పథకాల అమలుకు తొలి ప్రాధాన్యత

## - వీరారెడ్డిపల్లిలో రూ.25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

గుమ్మడిదల, ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గుమ్మడిదల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా మొల్లగూడెం మండల ప్రాథమిక పాఠశాలలో రూ. 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులు, వీరారెడ్డిపల్లి నుండి ముళ్లగూడెం వరకు రూ. 15 లక్షలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పలు పనులు



చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గా నర్సింగరావు, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్,కుమార్ గౌడ్, తదితరులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# శివరాంపల్లిలో అడ్డగోలు నిర్మాణాలు అనుమతులు సున్నా నిర్మాణాలు ఫుల్

## అధికారులు పట్టించుకోవాలంటున్న ప్రజలు



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్)శివరాంపల్లిలో అడ్డగోలు నిర్మాణాలు. అనుమతులు సున్నా నిర్మాణాలు ఫుల్ అనే వాదనలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయంశంగా మారింది.సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రాంతం ఓపెన్ స్పేస్ జోన్ పరిధిలోకి వస్తుంది.ఇక్కడ



ఎలాంటి నిర్మాణాలు చేపట్టెందుకు విలులేదని జగమెరిగిన సత్యమే. అయినను యాదేచ్చగా నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది.అడ్డు చెప్పాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదా లేక అందరు కుమ్మక్కయ్యారా అని అనుమానాలను స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క చిన్న స్థలంలో మూడు అంతస్థులు పెంట్ హౌజ్ నిర్మిస్తున్నారు. మరోపక్క ప్రధాన రహదారి పై సెల్లార్ తోవ్వుతున్నారు.దర్జాగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కట్టడి ఎందుకు చేయడం లేదో అంతుచిక్కని ప్రశ్నగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటి కైన అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకువాలని ప్రజలను నుండి డిమాండ్ లు వస్తున్నాయి.

# ఇష్టపడి చదివి లక్ష్యాలను ఛేదించండి

## - పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు ప్రారంభం- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రావు





గుమ్మడిదల, ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):విద్యార్థులు ఇష్టపడే చదివి తమ లక్ష్యాలను చేదించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లిలోని జిఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వ్యక్తిత్వ వికాస తరగతులను పటాన్ చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి తన సొంత నిధులతో ప్రారంభించారు. విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు భవిష్యత్తులో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల,జిన్నారం మండల పరిధిలోనీ సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్రాతునుదేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు అని, ఈ దశలో సరైన మార్గదర్శకం, ప్రేరణ ఎంతో అవసరమని అన్నారు. కేవలం పాఠ్యపుస్తకాల విద్య మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం, సమయపాలన, లక్ష్య నిర్ధారణ, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు నిపుణులచే ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పోటీ ప్రపంచంలో రాణించాలనే ఉద్దేశంతో ఈ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులు ఇష్టపడి చదువుతూ తమ లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చాలని ఆయన సూచించారు. పరీక్షల పట్ల భయం లేకుండా ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో శారద, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ గెలిచిన దోమ ఉన్నత పాఠశాల విద్యార్థి గౌర్వార్ అంకిత్ రావ్





దోమ, ప్రజా దర్బార్, (ఫిబ్రవరి 27)పరిగి పల్లవి కళాశాలలో సాఫ్ట్ లైన్ వారు నియోజక వర్గ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఎనిమిది వందల మంది పాల్గొన్నారు. దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థి గౌర్వార్ అంకిత్ రావ్ సాఫ్ట్ లైన్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నాడు.మండల పరిధిలో మొత్తం ముప్పై మూడు మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొనగా దోమ నుండి అంకిత్ రావ్ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించి కంప్యూటర్ గేలుపొందడం జరిగింది.విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి వెంకట్, జిహెచ్యం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువును కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని, పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటూ టెక్నాలజీ వైపు శ్రద్ధ వహించి మును ముందు ఉన్నత స్థానాలు పొందేలా ప్రతి ఉఫాద్యాయుడు తమ వంతుగా కృషి చేసి విద్యార్థులును ప్రగతి బాటలో నడిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉఫాద్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కడిగిన ముత్యంలా కవితక్క వచ్చింది

# తెలంగాణ బతుకమ్మ మా కవితమ్మ

**- ప్రజాస్వామ్య దేశంలో న్యాయమే గెలిచింది-హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట-ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు -కవితపై సిబిఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసిన కోర్టు -ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ -కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారని సాక్షాదారాలు లేవని స్పష్టం చేసిన కోర్టు**

రంగారెడ్డి ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్): –ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క దాదాపుగా 166 రోజుల నుండి తీహార్ జైల్లో ఆధారాలు లేని కేసు విషయంలో జైలు జీవితాన్ని గడపడం జరిగింది. ఈ కేసును కేవలం కక్షపూరితంగానే ఆమెను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయాలని. బిజెపి ప్రభుత్వం ఆమెపై కక్షపూరితంగా ఈ యొక్క కేసును ఈడీసీబీఐ దర్యాప్తు సంస్థలను వాడుకొని ఆమెకు ఇబ్బందులను గురి చేయడం జరిగింది. కానీ ఈరోజు ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు న్యాయబద్ధమైన తీర్పును వెలువరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్కకి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో న్యాయస్థానం క్లీన్ చీట్ ఇవ్వడం పట్ల పట్ల తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర



అధ్యక్షుడు ఎండి ముస్తఫా మాట్లాడుతూ... అక్రమ కేసులు పెట్టి తెలంగాణ ఆడబిడ్డను ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఈ బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తాగిన బుద్ధి చెప్తారని ఈరోజు న్యాయం గెలిచిందని తెలియజేయడం జరిగింది.

# - పంచాయతీ పాలక సభ్యులకు శిక్షణా తరగతులు



నందిగామ ఫిబ్రవరి27 (ప్రజాదర్బార్):– రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో మండల పరంగా ఉన్న వార్డు సభ్యులకు శుక్రవారం చివరి రోజు కావడంతో అధికారులు శిక్షణా తరగతులు నిర్వహించారు.గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు అధికారులు సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చక్రధర్ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# పారిశుద్ధ కార్మికులకు జీతాల పెంపు, ఉద్యోగ భద్రత ను పకడ్బందీగా అమలు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న- కార్మికులకు గ్లౌస్ మాస్కులు ప్రతిరోజు బూట్లను 3 నెలలకు ఒకసారి అందజేయాలి**

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (దంతాలపల్లి) ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్): గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు జీతాల పెంపు ఉద్యోగ భద్రతను పకడ్బందీగా అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 4.5.నెలల జీతాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కార్మికుల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉడుగుల లింగన్న మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం, వ్యాధుల నియంత్రణ--ఈ మూడు లక్ష్యాల వెనుక కనిపించని శ్రమ పారిశుద్ధ (సఫాయి) కార్మికులదేనని... తెల్లవారుజామున గ్రామం మేల్కొనేలోపే చెత్తాచెదారం, డ్రైనేజీలు, మురికి కాలువలు శుభ్రం చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను కాపాడే ఈ కార్మికులు నేడు తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య, సామాజిక సమస్యల మధ్య జీవిస్తున్నారన్నారు. పని భారం రోజురోజుకూ పెరుగుతోందని... కానీ జీతాలు మాత్రం పెరగడం లేదు. కొన్ని చోట్ల నెలల తరబడి వేతనాలు ఆలస్యమవుతున్నాయని... టీఏ, డీఏ, అలవెన్సులు లేవు. చేసిన పనికి సరైన పారితోషికం లేకపోవడం వల్ల కుటుంబాలు అప్పుల బారిన పడుతున్నారాన్నారు. పిల్లల చదువు, వైద్యం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీరని దుస్థితి ఉందన్నారు. రక్షణ పరికరాలు లేకుండా మురికి నీరు, ప్రమాదకర వ్యర్థాలు, విషపూరిత వాయువుల మధ్య పనిచేయాల్సి రావడం వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతోందన్నారు. చేతి తొడుగులు, మాస్కులు, బూట్లు లేకుండా డ్రైనేజీలు శుభ్రం చేయడం కేవలం కష్టం కాదు ---అది మానవ గౌరవానికి సంబంధించిన అంశం. చెత్తలో గాజు ముక్కలు, సూదులు ఉండటం వల్ల గాయాలు, అంటువ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. అయినప్పటికీ ఆరోగ్య



బీమా, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పండుగల సమయంలో అందరూ కొత్త బట్టలు ధరించి సంతోషంగా గడిపే వేళ, గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రం చిరిగిన దుస్తులతో గ్రామాన్ని శుభ్రం చేస్తూ ఉంటారు. రోడ్లపై మనం నడిచే పరిశుభ్రత వెనుక వారి చెమట చుక్కలున్నాయని... అందరూ నిద్రలో ఉన్న వేళ, వారు నిద్రలేని రాత్రులు గడిపి గ్రామాలను శుభ్రంగా ఉ ంచుతున్నారన్నారు. పారిశుద్ధ కార్మికుల జీతాలను తక్షణం పెంచి, సకాలంలో వేతనాలను చెల్లించాలన్నారు. టీఏ, డీఏ, ప్రమాద భత్యం వంటి అలవెన్సులు మంజూరు చేయాలన్నారు. రక్షణ పరికరాలు (గ్లవ్స్, మాస్కులు, బూట్లు) తప్పనిసరిగా అందించాలన్నారు. ఆరోగ్య బీమా మరియు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికులను రెగ్యులరైజ్ చేసి వారి జీవన స్థిరత్వాన్ని పెంచాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచే చేతులను గౌరవించడం సమాజపు నైతిక బాధ్యత. పారిశుద్ధ కార్మికుల గౌరవం కాపాడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు నెమ్మది నాగమ్మ సోమారపు మల్లమ్మ, కృష్ణ మహంకాళి శిరీష కొక్కు మల్లయ్య సోమారపు ఈ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ రవీందర్ రెడ్డి కి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా ఉత్తర్వులు

**- వరంగల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా ఉత్తర్వులు జారీ- జారీ చేసిన కలెక్టర్ నారాయణరెడ్డి- శాలువా, పూలమాలలతో సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్- నీతి, నిజాయితీకి మారుపేరు రవీందర్ రెడ్డి.**



కొత్తూరు, ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్): కొత్తూర్ మండల తాసిల్దార్ రవీందర్ రెడ్డి కి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి లభించింది. వరంగల్ కూడా ( కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆర్డర్ కాపీని ఆయనకు అందజేశారు. నీతి నిజాయితీకి మారుపేరు రవీందర్ రెడ్డి అని మండల ప్రజలు చెప్పుకుంటారు. సౌమ్యుడు, ఉద్యోగ ధర్మం లో నిబద్ధత కలిగిన వ్యక్తి మండలంలో ఎన్నో భూ సమస్యలను పరిష్కరించిన తాసిల్దార్ రవీందర్ రెడ్డి కి పదోన్నతి పట్ల మండల ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జీవితంలో అయన మరెన్నో ఉన్నత స్థాయిలో పైకి ఎదిగి పేదల సంక్షేమం కొరకు పని చేస్తూ ముందుకు సాగాలని వారు కోరుకుంటున్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరు తహసీల్దార్ రవీందర్ రెడ్డి అని కొత్తూరు మున్సిపాలిటీ,మండల ప్రజలు చర్చించు కుంటుంటారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే వారికి కార్యాలయం నిమిత్తం జరిగే పనుల విషయంలో ఎలాంటి యిబ్బంది కలగకుండా ఆయనే స్వయంగా చూస్తారు. అంతేకాదు భూమి సమస్యలు వున్నా వారికి అన్యాయం జరగకుండా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసి న్యాయం పక్షాన నిలబడతారని అయన పేరు సంపాదించారు. ప్రధానంగా రాజకీయ ఒత్తిడులకు బేధరకుండా న్యాయంగా విధులు నిర్వహించే వారని తహసీల్దార్ రవీందర్ రెడ్డికి పదోన్నతి లభించడం సంతోషంగా వున్నా అంత మంచి తహసీల్దార్ రవీందర్ రెడ్డి వంటి అధికారి పదోన్నతి పై బదిలీ కావడం బాధాకరంగా వున్నదని ప్రజలు చర్చించుకోవడం విశేషం. కొత్తూరు తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని వరంగల్ కూడా ( కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడంతో షాద్ నగర్ ఏమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తహసీల్దార్ రవీందర్ రెడ్డిని శాలువాలు, పూలమాలలతో గ నంఘా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కొత్తూరు తహసీల్దార్ గా రవీందర్ రెడ్డి విధుల నిర్వహణలో ఎంతో నిబద్ధతో విధులు నిర్వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగీరు రవికుమార్ గుప్తా, ఎల్లారం శేఖర్ రెడ్డి,వీరమోని దేవేందర్ ముదిరాజ్,కర్రోళ్ల సురేందర్,చిల్కమర్రి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే జ్ఞాన సముపార్జన.. జిల్లా కలెక్టర్ రాజర్షిషా..

ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి27: జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనమే అత్యుత్తమ సాధనమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరంతర పఠనం ద్వారా అపారమైన జ్ఞానంతో పాటు నైపుణ్యాలు మెరుగుపడతాయని, తద్వారా యువత మెరుగైన ఉద్యోగ అవకాశాలను దక్కించుకోవచ్చని ఆకాంక్షించారు. విద్యార్థులలో చిన్నతనం నుంచే పఠనాసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లాలోని పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను గుర్తించి పలు గ్రామాల నుంచి వినతులు అందుతున్నాయని, ఇది శుభపరిణామమని అన్నారు. ఆధునిక సాంకేతికతను జోడిస్తూ, కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో 'డిజిటల్ లైబ్రరీల'ను సైతం ప్రవేశపెడుతున్నామని, విద్యార్థులు ఈ వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులే స్వయంగా పుస్తకాలు రాసి ప్రచురించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో



ఎన్.బి.టి తెలుగు ప్రచురణ విభాగం సహాయ సంపాదకులు డా. పత్తిపాక మోహన్, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యుడు సామల రాజవర్ధన్, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు సుమన్వతి రెడ్డి పాల్గొని పఠన విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ అధికారి రామేశ్వర్, ప్రముఖ కవులు డా. ఉదారి నారాయణ, డా. కందేపి రాణి ప్రసాద్, పోరెడ్డి అశోక్, డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోలా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాచకుడే కానీ... మనసున్న మహారాజు!

సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రజాదర్బార్ న్యూస్ సత్తుపల్లి నగరం ఇంకా నిద్ర మత్తులో ఉండగానే.. ఆ వీధుల్లో ఒక నిశ్శబ్ద అడుగు సవ్వడి వినిపిస్తుంది. చిరిగిన చొక్కా, భుజాన నీలిరంగు సంచి, కాళ్లకు చెప్పులు లేవు.. నోటి నుండి మాట రాదు. కానీ, ఆ కళ్లకు మాత్రం ఎదుటివారి కష్టం కనిపిస్తుంది. అతను లోకానికి ఒక సామాన్య యాచకుడు.. కానీ గుణంలో మాత్రం ఒక గొప్ప మహారాజు! మరణ వార్తే అతని పిలుపు.. ప్రతి రోజూ ఉదయాన్నే ఒక దినపత్రిక కొంటాడు. అక్షరాలు పూర్తిగా చదవడం రాకపోయినా, ఎవరినైనా అడిగి ఎక్కడ 'మరణ వార్త' ఉందో తెలుసుకుంటాడు. ఒక్కసారి ఎవరైనా చనిపోయారని తెలిస్తే.. అతని ప్రయాణం మొదలవుతు తాను రోజంతా యాచించి కూడబెట్టిన ఆ చిల్లర నాణేలతో ఒక పూలదండ కొంటాడు. ఎవరూ పిలవాల్సిన అవసరం లేదు.. ఎవరూ దారి చూపాల్సిన పని లేదు.. చివరికి బంధువులు కూడా చేరకముందే.. ఆ పార్థివ దేహం దగ్గర అతను ప్రత్యక్షమవుతాడు. నిశ్శబ్దంగా వెళ్లి, ఆ మృతదేహానికి పూలమాల వేసి, తలవంచి నమస్కరిస్తాడు. సంబంధం లేని మనిషి, అసలు పరిచయమే లేని ప్రాణం.. కానీ ఆ మౌన జీవి కళ్లలో కనిపించే ఆవేదన అంతుచిక్కనిది. ఇది అతని అలవాటు కాదు.. మనిషి పట్ల అతనికున్న అత్యున్నతమైన గౌరవం. జీవితం ఎంత సరళం! రోజంతా గడిచాక, సత్తుపల్లి న్యూ బంక్ పక్కన ఉన్న హోటల్ దగ్గర అతను కనిపిస్తాడు. అక్కడ పడి ఉన్న టీ గ్లాసులను ఏరి యజమానికి ఇస్తాడు. బదులుగా అతను ఆశించేది కేవలం ఒక కప్పు టీ మాత్రమే! అడగడం అతని జీవనాధారం.. కానీ ఇతరుల కోసం ఇవ్వడం అతని స్వభావం.



సమాజానికి ఒక ప్రశ్న.. కోట్లు సంపాదించే మనం, పక్కవాడికి కష్టం వస్తే పలకరించడానికి కూడా సమయం లేదంటాం. కానీ ఏమీ లేని ఆ యాచకుడు, మనిషి చివరి ప్రయాణంలో తోడుగా నిలబడటమే తన ధర్మంగా భావిస్తున్నాడు. స్థాయి కాదు.. మనిషి మనసే అతన్ని మహారాజుని చేస్తుంది." సత్తుపల్లి వీధుల్లో తిరిగే ఆ మౌన సందేశం మనకు ఒకటే చెబుతోంది: ధనం ఉన్నవాడు గొప్పవాడు కాదు.. దానం చేసే గుణం ఉన్నవాడే నిజమైన మహానుభావుడు. రూపం తాత్కాలికం.. కానీ నీ మంచితనం మాత్రమే శాశ్వతం.

(రిపోర్టర్ బొల్లిపోగు సురేష్)

# శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



పజాదర్బార్,కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,27,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్--15వ వార్డులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హన్మంతన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి మరియు ప్రాంతీయ ప్రజల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజాన్ మాసం లో పండ్లకు భలే గిరాకీ



నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్) మద్దూరు: మున్సిపాలిటీ రంజాన్ మాసంలో పండ్లకు గిరాకీ ఎక్కువగా ఉంటోంది మిగతా రోజుల కంటే ఈ రంజాన్ మాసంలో పండ్ల వినియోగం అధికంగా ఉండడంతో ధరలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి ద్రాక్ష పండ్లు అయితే కిలో రూ.140 నుంచి రూ.160 వరకు విక్రయిస్తున్నారు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ద్రాక్ష పండ్ల ధరలు పెరగడానికి కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు రంజాన్ మాసంలో ఎక్కువగా వినియోగించే కర్బూజ పుచ్చకాయ పండు కిలో రూ. 30 నుంచి రూ.40 విక్రయిస్తున్నారు రిటైల్ మార్కెట్లో పండ్ల విక్రయాలు జోరందుకున్నాయి అరటి పండ్లు డజన్ ధర రూ.50 నుంచి రూ.60 వరకు పెరిగింది ఆరెంజ్ పండ్లు డజన్ ప్రకారం అమ్ముతున్నారు యాపిల్. కర్బుజ. పుచ్చకాయలు. పైనాపిల్ దానిమ్మ. ద్రాక్ష. బత్తాయి. బొప్పాయి. అరటి. సపోట. వంటి పండ్ల వినియోగం పెరగడంతో వీటి ధరల్లో రోజురోజుకు మార్పు కనిపిస్తుంది అదేవిధంగా ముస్లింలకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులకు భారీ ఎత్తున పండ్లు అవసరమవుతాయి దీనిని దృష్టిలో ఉంచుకొని పండ్ల ధరలను ఆ మంతంగా పెంచేస్తున్నారు కేవలం నెల రజుల వ్యాపారమే ప్రధానం అనే రీతిలో పండ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు

# ఏఐతో నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలకు బాటలు

**- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో**

పటాన్ చెరు, ఫిబ్రవరి 27, (ప్రజాదర్బార్): కృత్రిమ మేధస్సు (ఏఐ) తరచుగా ఉద్యోగాలను పునర్నిర్మించే విఘాతకరమైన శక్తిగా పరిగణిస్తున్నప్పటికీ, ఇది ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలను కూడా తెరుస్తుందని హైదరాబాదులో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్ రాజేంద్ర కుమార్ పాత్రో అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం 'ఏరోస్పేస్ పరిశ్రమపురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తన ప్రసంగంలో, వర్ధమాన ఏరోస్పేస్ ఇంజనీర్లు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ ను స్వీకరించాలని పాత్రో ప్రోత్సహించారు. సరైన సాధనాలు, పరిణతితో కూడిన విద్యార్థులు ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్ ఫ్లోలను గణనీయంగా మెరుగుపరచడానికి ఏఐని ఉపయోగించుకోగలరని చెప్పారు. ఏఐ ప్రాథమికంగా సీఏడీ (జూణ) నమూనాల సృష్టిని మార్చగలదా అనే ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయన్నారు. వాణిజ్య విమానాల పరిణామం, ప్రస్తుత వాతావరణం, భవిష్యత్తు పోకడలు, కీలక సవాళ్లు వంటి అంశాలపై పాత్రో మాట్లాడుతూ ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమపై లోతైన అవగాహనను కల్పించారు. విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఇంటీరియర్స్, ఏవియానిక్స్, నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాల్ (ఎంఆర్వో) వంటి ప్రధాన రంగాల గురించి ఆయన చర్చించారు. భారతదేశంలో పెరుగుతున్న విమానయాన రంగాన్ని ప్రస్తావిస్తూ, 2030 నాటికి మనదేశం లోని విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. దేశవ్యాప్తంగా విస్తరించిన ఎంఆర్వో సామర్థ్యాలకు బలమైన డిమాండ్ ఏర్పడుతుందని పాత్రో అంచనా వేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు



సమాధానమిస్తూ, కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్ నైపుణ్యాలు, ఏఐ సాధనాల పరిచయంతో కలపడం యొక్క ప్రాముఖ్యతను సైయంట్ ఉపాధ్యక్షుడు నొక్కి చెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని విద్యా సంస్థలకు ఆయన సూచించారు. చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు అర్థవంతమైన పారిశ్రామిక శిక్షణను కూడా పొందాలని ప్రోత్సహించారు. తొలుత, గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమ సమన్వయంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు. ఉపన్యాసం విలువైన పరిశ్రమ అంతర్దృష్టులను అందించడమే గాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో ఉద్భవిస్తున్న అవకాశాల కోసం సిద్ధం కావడానికి విద్యార్థులను ప్రేరేపించింది.

# మూసి ఉన్న మండల పరిషత్ కార్యాలయం తలుపులు.. బయట వేచి చూస్తున్న ప్రజలు!

ప్రజాదర్బార్/ తిరుమలగిరి ఫిబ్రవరి 26 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయం శుక్రవారం ఉదయం 10:45 గంటల వరకు తెరవకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ప్రభుత్వ కార్యాలయం నిర్ణీత సమయానికి ప్రారంభం కావలసి ఉండగా ప్రజలు మాత్రం మూసిన తలుపులనే చూడాల్సి వచ్చింది . వివిధ పనుల కోసం దూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు కార్యాలయం ముందు గంటల తరబడి నిరీక్షించారు. తలుపులు తెరుచుకోకపోవడంతో ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయంలో పడిపోయారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన కార్యాలయం ప్రజలకి అందుబాటులో లేకపోవడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? సమయపాలన పాటించాల్సిన అధికారులు ఆలస్యంగా రావడం సరైందా? అనే ప్రశ్నలు ప్రజలు వినిపిస్తున్నాయి. మా పనుల కోసం రోజువారి కూలీ వదిలి వచ్చాం కార్యాలయం తలుపులు మూసే ఉంటే మేము ఎవరిని అడగాలి అంటూ పలువురు అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారదర్శక పాలన,ప్రజలకు అందుబాటులో పరిపాలన, అంటూ ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు . ప్రజాసేవ కోసం ఉన్న కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో



లేకపోతే బాధ్యత ఎవరిది అన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇలాంటి ఘటనలపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విదులపట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల సమయాన్ని వృధా చేయడం పరిపాలన వైఫల్యం అని ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికలు హెచ్చరిస్తున్నారు.

# గ్రామ ప్రతిష్టను కాపాడుతూనే తమ వ్యక్తిగత గౌరవాన్ని పెంపొందించుకునేలా సర్పంచ్ల పాలన కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోషం





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట డివిజన్ పరిధిలోని 137 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన 3వ విడత శిక్షణా తరగతులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశస్థాయిలో ప్రధానమంత్రి, రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ లకు ఏలాంటి బాధ్యతలు ఉంటాయో, ఆ విధమైన బాధ్యతగా వ్యవహరించేలా గ్రామస్థాయిలో సర్పంచులను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధంగా రాజ్యాంగం ఈ అవకాశాలను కల్పించిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సర్పంచులు ఎలాంటి రాజకీయ పార్టీలకు తావు ఇవ్వకుండా తమ పరిపాలనను ప్రతి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేలా ఉండాలని, నేడు సర్పంచుల స్థాయిలో వచ్చే గౌరవం మర్యాదలతో రానున్న వ్యక్తిగత రాజకీయంఅభ్యున్నతికిదోహదపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళా సర్పంచుల స్థానాల్లో కుటుంబ సభ్యుల జోక్యం కల్పించకుండా మహిళా సర్పంచులు తమ నాయకత్వపటిమలను పెంపొందించుకోవాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగాపనిచేయాలని, గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహ నను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. వినూత్న ఆలోచనలతో పలెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని కలెక్టర్ తెలిపారు. నిధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు. 3 విడతలో అచ్చంపేట, ఉప్పునుంతల, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, పదర మండలాలకు చెందిన 137 మంది నూతన సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లోర్వేన్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,27,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం గ్రామ వాసులు రవిష్, రాహుల్ సుభాష్ నూతనంగా ఏర్పాటు చేసిన లోర్వేన్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ యువత శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు, మహిళలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ సుగుణ స్వామి



వెంకటాపూర్ (రామప్ప)పిబ్రవరి 27 (ప్రజాదర్బార్): మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలమేరకు కోటి రూపాయల సిసి రోడ్ పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించినారు. సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సిసి రోడ్ మరియు సైడ్ కాలువలు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని ఊరి అభివృద్ధి తన లక్ష్యం అని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఊరి ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,రామప్ప చైర్మన్ ఐలయ్య, గ్రామకమిటీ అధ్యక్షుడు శ్రీను ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కోటి ,యూత్ నాయకులు జాకీర్ ,రాజేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రత్యేక పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



దండేపల్లి, ఫిబ్రవరి 27(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం ముత్యంపేటగ్రామ పంచాయితీ కార్యలయంలో ప్రతి బుధ,శుక్రవారం నిర్వహించే ప్రత్యేక పశువైద్య సేవల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాదికారి ధనరాజ్ కోరారు. శుక్రవారం గ్రామపంచాయతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిభిరాన్ని సర్పంచ్ కుడిమెత తిరుపతి, ఉప సర్పంచ్ ఎండి ఫయాజ్ లతో కలిసి ప్రారంభించారు. ప్రతి శుక్రవారం పశువుల సంత ఉండడం వలన మూగ జీవాలకు తగు చికిత్సను అందించాలనేఉద్దేశంతో సేవల ప్రారంబించడం జరిగిందన్నారు. రైతు సోదరులు పశువైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో రైతులు, నాయకులు పాల్గోన్నారు. ఫోటో రైటప్ : వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యుడు.

## జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్గా బాధితులు స్వీకరణ.

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నేడు బాధితులు స్వీకరించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఈరోజు 12:30 గంటలకు కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని తన మొ దటి సంతకం పెట్టారు. అలాగే అదనపు కలెక్టర్లు ఇత రతర ఉన్నంత అధికారులు స్వాగతం పలికి ఘనంగా సన్మాని పుష్పగుచ్ఛం అందించారు. గద్వాలను అభివృద్ధి పతంలో తీసుకువెళ్లాలని మరియు సమస్యలు పరిష్కారానికి మరింక తర్వాత చూపాలని గద్వాల జిల్లా ప్రజలు కోరారు.



## గ్రామాభిరుద్ధీలో సర్పంచులు కీలకపాత్ర పోషించాలి

గామాభివృద్ధిలో సర్పంచులు కీలకపాత్ర పోషించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ సర్పంచ్‌ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన శిక్షణా ముగింపు కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఎన్నికలు ముగిసిన పార్టీ భేదాలు పక్కనపెట్టి గ్రామ అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లు, గ్రామ ప్రజలతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ఎలాంటి వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండి, ఐక్యతతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వ్యక్తిగత, విభేదాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తే ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు. సర్పంచ్‌లు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, గ్రామ ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయిలో మంచి పరిపాలన అందించడంలో సర్పంచ్‌లు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, శిక్షణా కేంద్ర సిబ్బంది, పెద్ద సంఖ్యలో నూతన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 27, ప్రజాదర్బార్: గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ గురుగుల సుజాత శ్రావణ్ దేశాయ్ అన్నారు. శుక్రవారం పిట్లం మండలం కంబాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పిస్తామన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కృషితో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అధికారులు,ప్రజల సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజవ్వ, పంచాయతీ కార్యదర్శి అంబయ్య,అంగన్ వాడీ టీచర్ సుజాత,ఆశ వర్కర్ నాగమణి,ఐకెపి విఓఏ వీరప్ప తదితరులు పాల్గొన్నారు.


## రైతుల సమస్యపై స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి -- కాలువ మరమ్మతులకు రూ.10,000 ఆర్థిక సహాయం



సిద్ధిపేట ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్) :సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని రంగనాయకసాగర్ కాలువ నుండి ఎల్లమ్మ జాలు మీదుగా దేవతల ఒర్రె ద్వారా మేడిపల్లి మంగనోని కుంటకు సాగునీటి కోసం తీసిన కాలువ పనులు మధ్యలో ఆగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై రైతులు వంగ రాజేశ్వర్ రెడ్డిని కలిసి తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో స్వయంగా కాలువ ప్రాంతాన్ని పరిశీలించారు. కాలువ ద్వారా నీటి ప్రవాహం ఎలా జరుగుతోందో పరిశీలించి, రైతుల సమస్యను అర్థం చేసుకున్నారు. తన వంతు సహాయంగా రైతులకు రూ.10,000 ఆర్థిక సహాయంను పంపారు. సాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులందరూ వంగ రాజేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాలువ మరమ్మత్తులకు సహకరించిన రైతులకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పిట్టల భీమయ్య, ఊపిరెడ్డి రాజిరెడ్డి, కాశ బోయిన దేవయ్య, బోనాల బాలయ్య, నూనె పోచయ్య, గుమ్మం తిరుపతి, తదుపరి నాయకులు రోహిత్ రెడ్డి, అల్లెపు సందీప్, పడిగే లింగం పాల్గొని ఆయన పంపిన ఆర్థిక సాయాన్ని మేడిపల్లి రైతులకు అందజేశారు.

## చిల్కూర్ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు డా. సౌందరరాజన్ కన్నుమూత

చేవెళ్ల,ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్): చిల్కూర్ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు డా. సౌందరరాజన్ స్వర్గస్తులయ్యారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతితో ఆలయ వర్గాల్లో, భక్తుల్లో తీవ్ర విషాదం నెలకొంది. రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం లోని చిల్కూర్ బాలాజీ దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన వారిలో డా. సౌందరరాజన్ ప్రముఖులు. ఆలయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్లో కట్టుదిట్టమైన నియమాలను పాటిస్తూ దేవస్థానం ప్రతిష్ఠను కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. వీసా బాలాజీగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రానికి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు సులభ దర్శన విధానాన్ని అమలు చేయడంలో ఆయన సేవలు విశేషం. ఆధ్యాత్మిక సేవలతో పాటు సామాజిక అంశాలపైనా ఆయన స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేసేవారు. దేవాలయ స్వతంత్రత, సంప్రదాయ పరిరక్షణపై ఆయన తీసుకున్న



వైఖరి విశేష చర్చకు దారి తీసింది. డా. సౌందరరాజన్ మృతిపై పలు రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన అంత్యక్రియలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిసింది.

## ఘనంగా కీసరలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం,

కీసర, ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్):జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్--1లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పెడుచుట్టి సదానంద నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ మాజీ మండల వర్కింగ్ అధ్యక్షులు రామిడి విజయ్ రెడ్డి హాజరై, గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో లబ్ధిదారురాలు తోకటి పద్మకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా రామిడి విజయ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవానికి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. గతంలో ఇందిరాగాంధీ పేదల గృహ నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చిన స్ఫూర్తితోనే నేడు ముఖ్యమంత్రి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్టు తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన గృహ నివాసం కల్పించాలన్నదే ప్రభుత్వ



సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజలింగం గౌడ్, సురేష్ గౌడ్, బండారి ఇలేష్, తాళ్ల భాగ్యమ్మ, తోకటి లలిత, మాజీ సర్పంచ్ యాదయ్య, కుమార్, అంజనయులు, సంతోష్ గౌడ్, సత్యనారాయణ, భికపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ విభాగము
జిల్లా కలెక్టర్ భూసేకరణ విభాగము, ఆదిలాబాద్
(ఫారం –VI)
(ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధకమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం–2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నెం.జి1/63/2019 తేది: -01-2026
ఆర్.డి.ఓ ఫైల్ నెం.బి/431/2019 తేది: -01-2026

ఈ దిగువ నిర్దిష్టపరిచిన ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలములోని 1. గొల్లాఘాట్, 2. నిపాణి గ్రామములోని మొత్తం విస్తీర్ణము ఎ.8.02 గుంటలు భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా ఇంటర్ స్టేట్ లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు– కోటి నుండి తాంసీ–బైపాస్ రోడ్ నిర్మాణము నిమిత్తం దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని భావించినందున సెక్షన్ 6(2) క్రింద (చట్టం 30/2013)లో పేర్కొనిన ప్రకారం నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

ఇట్టి ఇంటర్ స్టేట్ లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.ఎం.ఎస్.నెం. 58 ఐ అండ్ సిఎడి (ఎల్.ఎ.ఆర్ & ఆర్/ఎ2) ఇట్టి లోవర్ పెన్ గంగా ప్రాజెక్టనకు ప్రభుత్వం ఉత్తర్వుల శాఖ తేది 25.07.2017 ననుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టర్ –II మరియు III పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున ఆదిలాబాద్ జిల్లా బేల మండలములోని 1. గొల్లాఘాట్ 2. నిపాణి గ్రామములోని మొత్తం విస్తీర్ణము ఎ.8.02 గుంటలు భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన వానిని భూసేకరణ పనులు ప్రారంభ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూలు
గ్రామము:1.గొల్లాఘాట్ 2.నిపాణి (2 గ్రామములు) మండలము: భీంపూర్ జిల్లా:ఆదిలాబాద్

| క్ర.సం | సర్వే నెం. | బిట్ నెం. | సర్వే విస్తీర్ణం | పట్టా/ మెట్ట/ తరి | ఎంజాయి మెంట్ విస్తీర్ణం | పట్టేదార్ పేరు/ తండ్రి పేరు | కాస్తు దారు పేరు తండ్రి పేరు | చెట్లు/ బోర్ వెల్/ ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | | | 1.గొల్లాఘాట్ గ్రామము భీంపూర్ మండలం బైపాస్ రోడ్ | | | | | |
| 1 | 38/3/2 | 38/ఆ/ఎ | 0.09 | పట్టా/ మెట్ట | 0.09 | రెండ్ల కౌసల్య భర్త చిన్న గంగారెడ్డి | స్వంతం | లేదు |
| 2 | 39/3/2 | 39/అ1/2 | 1.03 | పట్టా/ మెట్ట | 0.30 | రెండ్ల గోవెర్దన్ తండ్రి గంగారెడ్డి | స్వంతం | ” |
| 3 | | 39/అ1/2/1 | | | 0.13 | రొడ్డ కిస్టాన్న తండ్రి రాజన్న | స్వంతం | ” |
| 4 | 40/1/2 40/3/2 | 40/ఆ1/2 | 0.15 | సీలింగ్ పట్టా/ మెట్ట | 0.15 | చింతల వామన్ తండ్రి రాములు | స్వంతం | ” |
| 6 | 41/1/2 | 41/4 | 1.18 | సీలింగ్ పట్టా/ మెట్ట | 0.08 | మెటిపెల్లి అశోక్‌రెడ్డి తండ్రి లచ్చురెడ్డి | స్వంతం | ” |
| 7 | | 41/11 | | | 0.35 | మహ్మద్ శారీఫ్ తండ్రి అబ్దుల్ రహేమాన్ | స్వంతం | ” |
| 8 | | 41/9/1 | | సీలింగ్ పట్టా/ మెట్ట | 0.05 | ఎర్రం విలాస్ తండ్రి గంగన్న | స్వంతం | ” |
| 9 | | 41/9/2 | | | 0.05 | ఎర్రం వినోద్ తండ్రి గంగన్న | స్వంతం | ” |
| 10 | | 41/9/3 | | సీలింగ్ పట్టా/ మెట్ట | 0.05 | ర్రమ్ అనిల్‌కుమార్ తండ్రి గంగన్న | స్వంతం | ” |
| 11 | 45/1/2 | 45/2/1 | 0.03 | | 0.35 | కళ్లెం రామక్క భర్త లచ్చన్న | స్వంతం | ” |
| 12 | 46/1/2 | 46/అ/1 | 1.07 | 38–ఇ సీలింగ్ పట్టా/మెట్ట | 1.07 | కళ్ళెం దేవరెడ్డి తండ్రి కిష్టు | స్వంతం | ” |
| 13 | 47/1/2 | 47/1/1 | 0.28 | పట్టా/ మెట్ట | 0.28 | దోనిపెల్లి రాజమ్మ భర్త రాజలింగు | స్వంతం | ” |
| 14 | 48/1/1/2 | 48/5/2 | 0.02 | సీలింగ్ పట్టా/ మెట్ట | 0.02 | నల్ల దేవరెడ్డి తండ్రి బాబన్న | స్వంతం | ” |
| 15 | 52/1/1/2 | 52/1 | 0.21 | | 0.21 | ఫాతిమా బీ భర్త అహమద్ | స్వంతం | ” |
| 16 | 60/1/1/2 | 60/ఆ1 | 0.24 | పట్టా/ మెట్ట | 0.24 | ఖిరాజ్‌దఃర్ నాగనాథ్ తండ్రి విట్టల్ | స్వంతం | ” |
| | మొత్తం | | 6.10 | | 6.10 | | | |
| | | | 2.నిపాణి గ్రామము భీంపూర్ మండలం బైపాస్ రోడ్ | | | | | |
| 1 | 64/1/2 | 64/ఆ1/2 | 0.15 | పట్టా/ మెట్ట | 0.15 | గడ్డం స్వామి తండ్రి నర్సింలు | స్వంతం | లేదు |
| 2 | | 64/అ/2/2 | 0.14 | పట్టా/ మెట్ట | 0.14 | గడ్డం అశోక్ తండ్రి నర్సింలు | స్వంతం | ” |
| 3 | 65/3/2 | 65/ఆ/2/2 | 0.3 | పట్టా/ మెట్ట | 1.03 | గోపిడి లక్ష్మి బాయి భర్త గణపతిరెడ్డి | స్వంతం | ” |
| | మొత్తం | | 1.32 | | 1.32 | | | |
| | సంపూర్ణ మొత్తం | | 8.02 | | 8.02 | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరి తెలియజేయు నిమిత్తం జారీ చేయనైనది.

ఇంటర్ స్టేట్ లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు నిర్మాణమునకు అధ్యాయము–II మరియు III సామాజిక ప్రభావము ఈ నిబంధనలు ప్రతిపాదనకు వర్తింపబడవు.

భూమి యొక్క ప్లాన్, ఏదైన పని దినము మరియు పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), రాజస్వ మండల అధికారి గారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణా ప్రభుత్వం / కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వం ఎంత భూమిని స్వాధీనము చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులకు పైన చూపిన భూములలో గల ఏదైన ప్రదేశంలోని ప్రవేశించి, సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూస్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించిన ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినముల లోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/– రాజస్వ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి, ఆదిలాబాద్
సం/– అదనపు కలెక్టర్ ఆదిలాబాద్
సం/– జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్

DIPR RO.No.1230/LA/PP/Advt/Pub/2025-26

# భగీరథ మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి



కోదాడ,ఫిబ్రవరి27(ప్రజాదర్బార్): కోదాడ పట్టణానికి తాగునీటిని అందించే మిషన్ భగీరథ మేజర్ పైపులైన్లకు జరుగుతున్న మరమ్మత్తు పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పైపులైన్ పనుల్లో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదని,యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నేటి నుంచి పట్టణంలోని అన్ని వార్డులకు అంతరాయం లేకుండా తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఫీట్టర్ హనుమంతరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత నిధులతో బోరు మరమ్మతు -- నీటి సమస్యకు పరిష్కారం



చేవెళ్ల, ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవునిఎర్రవల్లి 3వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ స్వంత నిధులతో పాత బోరుకు మరమ్మతులు చేయించి శుక్రవారం నీటి సరఫరాను పునఃప్రారంభించారు. బోరు మరమ్మతుల అనంతరం స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. దీంతో కొంతకాలంగా ఎదురవుతున్న తాగునీటి ఇబ్బందులు తీరనున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం చర్యలు తీసుకున్న కౌన్సిలర్‌కు వార్డు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




వేములవాడ, ఫిబ్రవరి 27:ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో శుక్రవారం కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ జయంత్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## అంతక్రియలకు ఆర్థిక సహాయం

దోమ, ప్రజా దర్బార్, (ఫిబ్రవరి 27) దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి హరిజన్ ఆగమ్మ అకాల మరణం పొందారు. విషయం తెలుసుకున్న మాజీ మండలాధ్యక్షురాలు తనయులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మీనింటి రేణుక,కాంగ్రెస్ పార్టీ పాలక వర్గం పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు పది వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలక వర్గం, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రీల్ ఏర్పాటుచేసిన మున్సిపల్ చైర్మన్ సరస్వతి జనార్ధన్

నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్) మద్దూరు: మున్సిపాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సరస్వతి జనార్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు రోగులతో సరైన వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు అలాగే. డాక్టర్ పావని మరియు ఆస్పత్రి సిబ్బందితో ఆస్పత్రిలో ఉన్న రోగుల గురించి మరియు ఆసుపత్రిలో ఉన్న ఏమైనా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో. మద్దూరు మున్సిపల్ చైర్మన్ సరస్వతి జనార్ధన్ కౌన్సిలర్స్ జీడి మౌనిక ప్రకాష్. సంజీవ్ నాయకులు ఐటీ రాజు సంజీవ్. ఎండి అన్వర్ ఎండి సలాం రియాజ్ తదితరులు పాల్గొన్నారు.




# డిజిటల్ హెల్త్ కార్డు ల పై అపోహలు వద్దు

## --ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి



జగిత్యాల, ఫిబ్రవరి27,(ప్రజాదర్బార్) ప్రభుత్వం జారీ చేయబోయే డిజిటల్ హెల్త్ కార్డులపై అపోహలు వద్దని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఓల్డ్ హైస్కూల్లో పని చేస్తూ ఈనెల లో ఉద్యోగ విరమణ పొందుతున్న రాళ్ల బండి సావిత్రి మోహన్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ (సోషల్) సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ హెల్త్ కార్డుల నిర్వహణ ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిర్వహణ ఉంటుందని వారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్స్ కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ ఈ స్కీము అన్లిమిటెడ్ గా వర్తిస్తుందని వారన్నారు. అదేవిధంగా సర్వీసు రూల్స్ కు త్వరలోనే పరిష్కారం లభించి పదోన్నతులు వస్తాయని వారన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం శాసన మండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పిఆర్సి సాధన కోసం త్వరలోనే ఉద్యమిస్తామని అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వంపై పోరాడుతామని వారన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదు అని ఉద్యోగ విరమణ అనంతరం సేవ చేయాలని వారు అన్నారు అనంతరం సావిత్రి గారి సేవలను కొనియాడారు సావిత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, పీ ఆర్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జమున జిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

# శ్రీ సూర్య దేవాలయం లోప్రత్యేక కుంకుమ పూజలు--అమ్మ వారికి ముడుపు సమర్పణ






జగిత్యాల, ఫిబ్రవరి27,(ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణ చింతకుంట సమీపం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2026 ఫిబ్రవరి27 ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, ఆలయంలో పట్టణంలోని మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి శ్రీహరిచే ఆశీర్వచనములతో బహుకరించారు తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు శ్రీ జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరు సాయి రచించిన నాలో మహాభారతం పుస్తకం ఉచిత పంపిణి చేసారుఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, సునీత, తార, హర్షిణి, గంగవ్వ. అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నామ్ 2.0 లో ఉన్న సాంకేతిక ఇబ్బందులు పరిష్కరించండి

**-ఈ సీజన్ వరకు ఈ నామ్ 1.0 ద్వారా పసుపు కొనుగోలు జరపండి- సంబంధిత జాయింట్ సెక్రెటరీని కోరిన ఎంపీ అర్వింద్- సానుకూలంగా స్పందించిన జాయింట్ సెక్రెటరీ, తగు ఆదేశాలు జారీ--నేటి నుండి 1.0 ద్వారానే కొనుగోళ్లు**



నిజామాబాద్ ఫిబ్రవరి 27: ప్రజాదర్బార్ ప్రతినిధి: నగరంలోని మార్కెట్ యార్డ్ లో ఈనామ్ 2.0 ద్వారా జరుగుతున్న కొనుగోళ్ల జప్యంపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి స్పందించారు. బుధవారం సాయంత్రం జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మార్కెటింగ్ అధికారులు మరియు వ్యాపారస్తులు ఇప్పటివరకు ఈయన 1.0 ద్వారా సక్రమంగా కొనుగోళ్లు జరిగాయని, ఇప్పటినుండి ఈ నామ్ 2.0 ద్వారా కొనుగోలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ నామ్ 2.0 వర్షన్ లో రైతులకు లాట్ ఐడీలు జారీ చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రైతుల మొబైల్ నెంబర్ల ఎంట్రీ తప్పనిసరి తదితర కారణాలతో ప్రక్రియ ఆలస్యం అవుతుందని వారు వివరించారు. వివరాలు తెలుసుకున్న వెంటనే ఎంపీ అర్వింద్ ఢిల్లీలోని సంబంధిత ఈ నామ్ జాయింట్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన చిన్మయి గోత్మారే తో చరవాణి ద్వారా రైతులు, అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో పెద్ద ఎత్తున పసుపు వస్తున్నదని, ఈనామ్ 2.0 లో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని, దీనివల్ల రైతులు, వ్యాపారస్తులు, మార్కెటింగ్ అధికారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వారికి వివరించారు. ఈనామ్ 2.0 లో ఉన్న సాంకేతిక ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని, ప్రస్తుత సీజన్ ముగిసే వరకు ఈ నామ్ 1.0 ద్వారానే కొనుగోళ్ళ ప్రక్రియ చేపట్టాలని ఎంపీ కోరారు. దీనిపై జాయింట్ సెక్రెటరీ గోత్మారే స్పందిస్తూ ఈ నామ్ 2.0లో గల సాంకేతిక ఇబ్బందులను తొలగిస్తామని, అప్పటివరకు ఈ నామ్ 1.0 ద్వారానే కొనుగోలు జరిగేలా తగు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. కాగా నిన్న సాయంత్రమే ఈ నామ్ 1.0 ద్వారా కొనుగోలు చేపట్టాలని మౌఖిక ఆదేశాలు వచ్చినప్పటికీ, ఈరోజు ఉదయం సాఫ్ట్వేర్ లో తగు మార్పులు చేసి సమస్యను పరిష్కరించారు. తమ సమస్యలను సత్వరమే పరిష్కరించి, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా కొనసాగేలా చర్య తీసుకున్న ఎంపీ కి అధికారులు, వ్యాపారస్తులు,రైతులు ధన్యవాదాలు తెలియజేశారు.

# సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు మండల,మున్సిపాలిటీ కమిటీ నియామకం



నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్): మద్దూర్: మండల్ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాను సారం మద్దూర్ మండల కేంద్రంలో ఆర్టీఐ పిసి రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని, మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేస్తే అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తూ పాలనలో పారదర్శకత , జవాబుదారీతనం లేకుండా పోయిందని అన్నారు. అలాగే నారాయణపేట అసెంబ్లీ యూత్ కన్వీనర్ గా వెంకటేష్, మద్దూర్ మండల అధ్యక్షుడిగా చిన్న నరసింహులు, ఉపాధ్యక్షులు గా రవీందర్ రెడ్డి , మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగేష్ ని నియమించడం జరిగింది. ఈ సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జ్ గణేష్,యూత్ కన్వీనర్ రమేష్,వెంకటయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం గెలిచింది కప్పాటి పాండురంగారెడ్డి



రంగారెడ్డి, ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్ ): ఢిల్లీ లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు క్లీన్ చిట్ లభించడం న్యాయం గెలిచినట్లేనని జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. కడిగిన ముత్యం లా మా అధ్యక్షురాలు బయటకు వచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో నమోదైన అభియోగాలపై విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన ఆరోపణలను కొట్టివేస్తూ తీర్పు వెలువరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో కవితతో పాటు ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారని నిరూపించే సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేయడం గమనార్హమన్నారు. నిజం, న్యాయం ఎప్పటికైనా విజయం సాధిస్తాయని ఈ తీర్పు మరోసారి నిరూపించిందని కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు.

**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**బహిరంగ ఇ-టెండరు ప్రకటన నెం. డిఆర్ఎం/పనులు/ బిజడ్ఎ/08/2026, తేది:25.02.2026** PUB/2025

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు దిగువ సంతకందారుచే దిగువ పనుల కొరకు ప్రతిదాని ముందు పేర్కొనబడిన తేదీన 15.00 గం.ల వరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.1. **టెండరు నెం.:** ఇ-09-నార్త్-బిజడ్ఎ-2026 **పని వివరాలు: పని పేరు:** గోదావరి పుష్కరాలు-2027: కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్ల వద్ద హోల్డింగ్ ఏరియాలు, మరుగుదొడ్లు, వాటరింగ్ ఏర్పాట్ల కొరకు శాశ్వత మరియు తాత్కాలిక ఏర్పాట్లు (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ఐడి: 11.06.53.25.3.55.017 ఆఫ్ 2025-26) - కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్ల వద్ద రోడ్డు పని చేయుట. **పూర్తి చేయు కాలం:** 09 (తొమ్మిది నెలలు). **టెండరు విలువ(₹):** 4,78,66,496.00 **ఇ.ఎం.డి (₹):** 3,89,300.00. **ముగింపు తేది:** 20/03/2026.

క్ర.సం.2. **టెండరు నెం.:** ఇ-10-నార్త్-బిజడ్ఎ-2026 **పని వివరాలు: పని పేరు:** గోదావరి పుష్కరాలు-2027: కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్ల వద్ద హోల్డింగ్ ఏరియాలు, మరుగుదొడ్లు, వాటరింగ్ ఏర్పాట్ల కొరకు శాశ్వత మరియు తాత్కాలిక ఏర్పాట్లు (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ఐడి: 11.06.53.25.3.55.017 ఆఫ్ 2025-26) - కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్ల వద్ద సిఓపి షెల్టర్ల ఏర్పాటు చేయుట. **పూర్తి చేయు కాలం:** 09 (తొమ్మిది నెలలు). **టెండరు విలువ(₹):** 2,61,92,998.00 **ఇ.ఎం.డి (₹):** 2,81,000.00. **ముగింపు తేది:** 20/03/2026.

1. టెండరు షరతులు / పూర్తిగా పనిపేరు, పై పనుల కొరకు ఇదే స్వభావం, అర్హతా ప్రాతిపదిక మొదలగు వంటి ఇతర వివరాలు "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2. ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" దర్శించవలసిందిగా భావి టెండరుదారులకు సలహా ఇవ్వబడుచున్నది.
3. డివిజనల్ రైల్వే మేనేజర్ వారి కార్యాలయము (పనులు) ద.మ. రైల్వే, విజయవాడలో మరియు విజయవాడ డివిజన్ యొక్క ఎడిఇఎన్ సబ్-డివిజనల్ కార్యాలయములలో ఉన్న నోటీసు బోర్డులో కూడా వీక్షించుటకు టెండరు ప్రకటన ప్రదర్శించబడినది.
4. ఎలాంటి కారణం చూపకుండా టెండరు రద్దు చేయు హక్కు రైల్వేకు కలదు.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ**

**టెండరు నెం.జిటిఎల్-ఇఎం-78-2025-26 తేది: 25.02.2026** PUB/2026

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

**టెండరు నెం.:** జిటిఎల్-ఇఎం-78- 2025-26, **పని పేరు:** గుంతకల్ డివిజన్: రాయచూరు - ప్రస్తుతమున్న హెచ్ఎల్ ప్లాట్‌ఫారం కూలగొట్టుట ద్వారా రాయచూర్ గూడ్స్ షెడ్ యొక్క అప్‌గ్రేడ్ చేయుట కొరకు విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు విలువ (₹):** 70,61,086.20.
**ముగింపు తేదీ మరియు సమయం: 20.03.2026 న 15.00 గం.లు.**
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in నకు లాగాన్ కండి. టెండరుకు ఏదేని సవరణ ఉంటే అన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును. టెండరు డాక్యుమెంట్‌ను టెండరుదారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనుట/ బిడ్ చేయుటకు టెండరుదారు చెల్లుబాటయ్యే డిఎస్‌సి (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) కలిగి ఉండాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్**

**నెం.ఎస్‌డబ్ల్యు/148/డబ్ల్యు॥/టెండరు ప్రకటన/2025-26 తేది:25.02.2026** PUB/2027

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కోఆర్డినేషన్, నాందేడ్, దక్షిణ మధ్య రైల్వే వారిచె దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

క్ర.సం.1, **టెండరు నెం.** టి-202526-3-114 **అథారిటీ:** కో-ఆర్డ్, **టెండరు విలువ రూ.లలో:** 2,12,92,726.36, **బయానా సొమ్ము రూ.లలో:** 2,56,500.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు. **పని వివరణ:** నాందేడ్ డివిజన్: మన్మాడ్-ముధ్కేడ్-టిబిఆర్-40.550 టికెఎం, టిబిఆర్ (టిఓ) - 76 సెట్లు (అనుబంధం ప్రకారం మంజూరు చేయబడిన లోకేషన్లు జత చేయబడినవి) **టెండరు ఫారం ధర రూ.లలో:** 0.00.

క్ర.సం.2, **టెండరు నెం.** టి-202526-2-115 **అథారిటీ:** కో-ఆర్డ్, **టెండరు విలువ రూ.లలో:** 16,50,25,139.04, **బయానా సొమ్ము రూ.లలో:** 9,75,100.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు. **పని వివరణ:** నాందేడ్ డివిజన్ - ఎస్ఎస్ఇ/పి.వే/ఎన్ఇడి పరిధి: వివిధ యార్డులు (సిఆర్‌యు ఎల్‌బిజి, ఎన్ఇడి, ఎంటిడిఐ & ఎంజిసి-5 యార్డులు) వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డు మెరుగు పర్చుట మరియు అప్‌గ్రేడ్ చేయు పనులు. **టెండరు ఫారం ధర రూ.లలో:** 0.00.

క్ర.సం.1. **టెండరు నెం. టి-202526-3-114 ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు)** ఏదేని ట్రాక్ నిర్వహణ పనితో సహా రైల్వే ట్రాక్ పని.
క్ర.సం.2. **టెండరు నెం. టి-202526-2-115 ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు)** ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా)

పై అన్ని టెండర్లు **20.03.2026న 15.00 గం॥లకు** ముగుస్తాయి.

**సీనియర్ డిఇఎన్/కో-ఆర్డ్/నాందేడ్**

**టెండరు ప్రకటన నెం.42-2025-26_ సీనియర్_డిఇఇ_టిఆర్‌డి_హెచ్‌వైబి, తేది:26.02.2026** PUB/2028

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డిఇఇ/ టిఆర్‌డి/హెచ్‌వైబి వారు **టెండరు నెం. 42_2025-26_సీనియర్ డిఇఇ_టిఆర్‌డి_హెచ్‌వైబి, తేది: 26.02.2026** లో ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు. **ముగింపు తేది: 20.03.2026న 15.00 గం.లు.** బిడ్డర్లు ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే వారి ఒరిజినల్ / సవరించిన బిడ్లను సమర్పించవలసి ఉంటుంది. ఇట్టి టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవేని అట్టి మాన్యువల్ ఆఫరు స్వీకరించబడితే పరిశీలించబడదు.

**క్ర.సం.1. పని వివరణ: హైదరాబాద్ డివిజన్** - ఎస్‌సి-డిహెచ్ఎన్ఇ సెక్షన్: 1. పిఎఎస్ఆర్ మరియు జిడబ్ల్యుడి స్టేషన్ల మధ్య కి.మీ. 56/0-100 వద్ద ఎల్‌సి నెం. 05, 2. ఎస్‌హెచ్ఎన్ఆర్-బిఏబిఆర్ స్టేషన్ల మధ్య కి.మీ.69/0-100 వద్ద ఎల్‌సి నెం.33, 3. ఎంబిఎన్ఆర్-ఎంక్యూఎన్ స్టేషన్ల మధ్య కి.మీ.122/200-300 వద్ద ఎల్‌సి నెం.65, 4. ఎంబిఎన్ఆర్- ఎంక్యూఎన్ స్టేషన్ల మధ్య కి.మీ.126/ 500-600 వద్ద ఎల్‌సి నెం.68, 5. ఎంబిఎన్ఆర్-ఎంక్యూఎన్ స్టేషన్ల మధ్య కి.మీ.126/ 500-600 వద్ద ఎల్‌సి నెం.77, 6. డికెసి-కెక్యూక్యూ స్టేషన్ల మధ్య కి.మీ.141/900-142/0 వద్ద ఎల్‌సి నెం.76, 7. కెక్యూక్యూ-డబ్ల్యుపిఆర్ స్టేషన్ల మధ్య కి.మీ. 152/500-600 వద్ద ఎల్‌సి నెం.83, 8. డబ్ల్యుపిఆర్-ఎస్ఆర్ఎన్ఆర్ స్టేషన్ల మధ్య కి.మీ.169/0-100 వద్ద ఎల్‌సి నెం.92, 9. ఎస్ఆర్ఎన్ఆర్-జిడబ్ల్యుడి స్టేషన్ల మధ్య కి.మీ.180/0-100 వద్ద ఎల్‌సి నెం.96, 10. కెఆర్ఎన్‌టి-డియుయు స్టేషన్ల మధ్య కి.మీ.253/100-200 వద్ద ఎల్‌సి నెం.138, 11. డియుయు-విడిఐ స్టేషన్ల మధ్య కి.మీ.258/600-700 వద్ద ఎల్‌సి నెం.141, వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్లు 11 తొలగించుట - విద్యుత్ టిఆర్‌డి ఏర్పాట్లు. **టెండరు ప్రకటిత విలువ (₹):** 49,19,588.80. **ఇఎండి (₹):** 98,400.00. **పూర్తి చేయు కాలం:** 06 నెలలు. **ముగింపు తేది:** 20.03.2026.
వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండరు యొక్క పూర్తి వివరాలు చూడదగిన నోటీసు బోర్డు ప్రదేశము: **సీనియర్ డిఇఇ/ టిఆర్‌డి/హెచ్‌వైబి, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500025** వారి కార్యాలయం.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/టిఆర్‌డి/హైదరాబాద్**

**టెండరు ప్రకటన నెం.43-2025-26_ సీనియర్_డిఇఇ_టిఆర్‌డి_హెచ్‌వైబి, తేది:26.02.2026** PUB/2029

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డిఇఇ/ టిఆర్‌డి/హెచ్‌వైబి వారు **టెండరు నెం. 43_2025-26_సీనియర్ డిఇఇ_టిఆర్‌డి_హెచ్‌వైబి, తేది: 26.02.2026** లో ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు. **ముగింపు తేది: 20.03.2026న 15.00 గం.లు.** బిడ్డర్లు ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే వారి ఒరిజినల్ / సవరించిన బిడ్లను సమర్పించవలసి ఉంటుంది. ఇట్టి టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవేని అట్టి మాన్యువల్ ఆఫరు స్వీకరించబడితే పరిశీలించబడదు.

**క్ర.సం.1. పని వివరణ: హైదరాబాద్ డివిజన్** - ఎస్‌సి-ఎన్‌యుఇ సెక్షన్: 1. ఎంఓబి - ఎంఇడి స్టేషన్ల మధ్య కి.మీ. 582/ 300-400 వద్ద ఎల్‌సి నెం. 240 కి బదులుగా ఆర్‌యుబి నిర్మాణం. 2. ఎంఓబి - ఎంఇడి స్టేషన్ల మధ్య కి.మీ. 583/ 700-800 వద్ద ఎల్‌సి నెం. 241 కి బదులుగా ఆర్‌యుబి యొక్క నిర్మాణం. 3. ఎంఇ-ఎంఓబి స్టేషన్ల మధ్య కి.మీ. 575/700-800 వద్ద ఎల్‌సి నెం. 238 కి బదులుగా ఆర్‌యుబి యొక్క నిర్మాణం. 4. డబ్ల్యుడిఆర్-ఎంఇ స్టేషన్ల మధ్య కి.మీ. 559/600-700 వద్ద ఎల్‌సి నెం. 231 కి బదులుగా ఆర్‌యుబి యొక్క నిర్మాణం. 5. ఎంజడ్ఎల్ - డబ్ల్యుడిఆర్ స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 550/300-400 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 225 తొలగించుట. 6. టిఎండి-బికెయు స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 528/700-800 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 216 తొలగించుట. 7. యుపిడబ్ల్యు-కెఎంసి స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 504/400-500 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 207 తొలగించుట. 8. ఎన్‌విటి - జెకెఎం స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 446/750-800 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 189 తొలగించుట. 9. ఎన్‌విటి - జెకెఎం స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 448/800-850 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 189ఎ తొలగించుట. 10. డిఎస్ఎక్స్-ఎన్‌విటి స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 444/250-300 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం.187 తొలగించుట. 11. బిఎబి- బిఎస్ఎక్స్ స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 422/100-150 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 180 తొలగించుట. 12. జెకెఎం-బిడిహెచ్ఎన్ స్టేషన్ల మధ్య ఆర్‌యుబి ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 5/550-550 వద్ద కాపలాదారుగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 4/జెబి తొలగించుట - విద్యుత్ టిఆర్‌డి ఏర్పాట్లు. **టెండరు ప్రకటిత విలువ (₹):** 56,37,620.34. **ఇఎండి (₹):** 1,12,800.00 **పూర్తి చేయు కాలం:** 06 నెలలు. **ముగింపు తేది:** 20.03.2026.
టెండరు యొక్క పూర్తి వివరాలు చూడదగిన నోటీసు బోర్డు ప్రదేశము: **సీనియర్ డిఇఇ/ టిఆర్‌డి/హెచ్‌వైబి, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500025** వారి కార్యాలయం.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ టిఆర్‌డి/హైదరాబాద్**

A2569

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

## డీలర్లకు ఇచ్చిన హామీలను

# కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

**-రూ.5వేలు గౌరవవేతనం చెల్లించాలి.. -పదేళ్ళ బకాయిలు ఖాతాల్లో జమచేయాలి..**
**-రేషన్ డీలర్ల సంక్షేమసంఘం రాష్ట్రాధ్యక్షుడు రమేష్ బాబు..**



జిల్లాప్రతినిధి పెద్దపల్లి, ఫిబ్రవరి27(ప్రజాదర్బార్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేషన్ డీలర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం శుక్రవారం సిరి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రమేష్ బాబు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర కమీషను పేరుతో కాలాయాపన చేయకుండా ఒకే కమీషన్ చెల్లించాలని, గతేడాది నుండి రేషనుషాపుల్లో మగ్గుతున్న దొడ్డుబియ్యాని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రూ. 5వేల గౌరవవేతనం చెల్లించాలన్నారు. రేషనుషాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి తక్కువ ధరకే నిత్యవసర సరుకులు అందుబాటులోకి తేవాలని, డీలర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వేబ్రిడ్జీల ఏర్పాటు, కరోనాతో మరణించిన డీలర్ల కుటుంబనికి రూ. 20లక్షలు పరిహారం చెల్లించాలని, అద్దె, కరెంటుబిల్లు, ఇతర ఖర్చులను ప్రభుత్వమే భరించాలని సూచించారు. ఎప్పటి కమీషన్ అప్పుడే జమచేయాలని, హైద్రాబాదులో రేషన్ భవన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని, అర్హతను బట్టి డీలర్లకు పదోన్నతులు కల్పించాలని రమేష్ బాబు కోరారు. అంతకుముందు నూతన జిల్లా అధ్యక్షుడిగా మద్దెల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంకెన తిరుపతిగౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సమావేశంలో నాయకులు రెడ్డిమల్ల హన్మాండ్లు, ఊక శేఖరరావు, చంద్రశేఖర్, పులిమామిడి లక్ష్మినారాయణ, కిరణ్ కుమార్ రెడ్డి, చిలగాని మోహన్, పోతరాజు రమేష్, భానుచందర్ రావు, వెంకన్న, భాస్కర్ రెడ్డి, సందీప్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ ముంతన్ గోడ్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మక్తల్ ఫిబ్రవరి 27 ప్రజా దర్బార్ మక్తల్ నియోజకవర్గం మంతన్ గోడ్ ఉన్నత పాఠశాలలో నేడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల 10 వతరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులుగా, కలెక్టర్లుగా, డీఈవోలుగా హెడ్మాస్టర్లుగా వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలని ప్రశంసనీయంగా పోషించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎండి అబ్దుల్ ఖదీర్, కలెక్టర్గా జి కావేరి. అడిషనల్ కలెక్టర్గా డి అనూష. డీఈవోగా కే జ్యోతి, డిప్యూటీ డిఈఓ గా సి. శిరీష, యంఈవోగా కే నరేష్, వ్యవహరించారు. మధ్యాహ్నం సెషన్ లో, భాగస్వామ్యమైన విద్యార్థులందరూ తమ తమ అనుభవాలను పాఠశాల విద్యార్థులతో,ఉపాధ్యాయులతో పంచుకున్నారు. కే అనూష అనే విద్యార్థిని బోధనలో ప్రథమ బహుమతి ని గెలుచుకున్నది. ఎండి సమీర్ అనే విద్యార్థి ద్వితీయ స్థానం లో నిలిచాడు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ మండల ఎంఈఓ, గజిటెడ్ హెడ్మాస్టర్, ఖాజా అమీరుద్దీన్ గారు ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఎవీ వెంకటేష్, ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహ చారి, శ్రీనివాసరావు, సునంద, సూర్యచంద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్ సైతం కార్యక్రమాన్ని వీక్షించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.


కొత్తూరు,ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్): రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజురైనా కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూనిరు పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అమ్మాయిల వివాహానికి ఆర్థిక సహాయం అందించే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు.కొత్తూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తహసీల్దార్ రవీందర్ రెడ్డి,కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు



గొంగళ్ల హరినాథ్ రెడ్డి,సర్పంచ్ లు ఎర్రోళ్ల జగన్, శ్రీరాములు,నాయకులు సిద్దాపూర్ ఎల్లారం శేఖర్ రెడ్డి, ఆగీ రు రవికుమార్ గుప్తా,కర్రోళ్ల సురెందర్, రాం దాస్ నాయక్, పీర్లగూడం మహేష్ గౌడ్,లింగారం సురేష్,కాట్న పాండు,ప్రజాప్రతినిధులు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు, మహిళలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

చేవెళ్ల, ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్ ): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి నెల శుద్ధ ఏకాదశి సందర్భంగా నిర్వహించే ప్రభాత నగర సంకీర్తన కార్యక్రమం శుక్రవారం పాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు చేవెళ్ల పట్టణ
కేంద్రంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున 5.30 గంటలకు చేవెళ్ల గ్రామ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రారంభమైన సంకీర్తన, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భజనలు చేస్తూ తిరిగి ఆలయానికి చేరుకుంది. హనుమన్నామ స్మరణతో పట్టణం మార్మోగగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరోత్తమ్ రెడ్డి, చేగురి బోజి రెడ్డి, గవ్వల మల్లేష్, అనంత్ రెడ్డి, రమణ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాగా వెంకటేష్, మధుకర్ రెడ్డి,పాలగుట్ట బాలయ్య, చాకలి శ్రీనివాస్, అవుసుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు విశేషంగా హాజరయ్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ఐక్యతకు,సాంప్రదాయ పరిరక్షణకు దోహదపడతాయని భక్తులు పేర్కొన్నారు.



# అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్‌పై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**





రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 27,ప్రజాదర్బార్ ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట పోలీసుల ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శిబిరాన్ని ప్రారంభించి, అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు మరియు మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రత అని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ట్రాఫిక్ నియమాలు మరియు రోడ్డు భద్రత నిబంధన లు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయ కుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ అభినెయ్‌కు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐలు రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది మరియు వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు తరచు వైద్య పరీక్షలు నిర్వహించాలి

## -- ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అహసనుల్లా

ఆర్మూర్ ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్ )ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి దివ్యాంగ విద్యార్థులతో పరీక్షలు నిర్వహించిన ఆర్ బి ఎస్ కే బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు వారు మాట్లాడుతూ వైద్యులు దివ్యాంగ విద్యార్థులకు తరచు వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా వారి ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స చేయించడానికి ఆస్కారం ఉంటుందని రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అహసనుల్లా సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే బృందం శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్నవిద్యార్థులకు భవిత కేంద్రంలో వారానికి రెండు రోజులు అందించే ఫిజియోథెరపీ వైద్య సేవలను గురించి వైద్యురాలు అరుణ వివరించారు. అనంతరం వివిధ సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగ విద్యార్థులకు వైద్య బృందం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఇతర పరీక్షలు అవసరం ఉన్న వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించడం కోసం రిఫర్ చేసారు. అనంతరం సదరం సర్టిఫికేట్, యూడీఐడీ కార్డులు లేని దివ్యాంగ విద్యార్థులతో పాటు ఆసరా పింఛన్ రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. వారు పేర్కొన్న సమస్యలన్నింటినీ నమోదు చేసుకొని జిల్లా కలెక్టర్‌కు



నివేదిస్తామన్నారు. సమస్యలను వెంటది వెంట పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ సిద్ధంగా ఉన్నారన్నారు. ఫిజియోథెరపీ సేవలను నిరంతరం కొనసాగించడంతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయాలన్నారు. దివ్యాంగ విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. అదేవిధంగా స్పీచ్ థెరపీ అవరసం ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఆర్‌బీఎస్‌కే బృందంలో ఫార్మసిస్టు సుమలత, ఏఎన్‌ఎం వసంత ఉన్నారు. భవిత కేంద్రంలో ఐఈఆర్పీలు కిషన్, సురేష్, సీజీవీ కవిత ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణం

నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 27, ప్రజాదర్బార్: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణం చేపడుతుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. శుక్రవారం మహమ్మద్ నగర్ మండలంలోని తెల్లపూర్, హసన్ పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. అలాగే గాలిపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన అంగన్ వాడీ కేంద్రం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక వసతులతో కొత్త గ్రామపంచాయతీ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామాలలోని అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. హసన్ పల్లి గ్రామ మహిళ సంఘాలకు అన్యాయం జరిగిందని, విచారణ వేగవంతంగా కొనసాగుతుందని త్వరలోనే మహిళా సంఘాలకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ డిఎల్



పిఓ ప్రసాద్ రావు, తహసీల్దార్ లత,ఎంపీడీఓ వెంకట సత్యనారాయణ రెడ్డి,ఎంపీఓ అనిత, పంచాయతీరాజ్ డిప్యూటీఈఈ మధుబాబు, ఐసిడిఎస్ సిడిపిఓ సౌభాగ్య, సూపర్ వైజర్ రాజేశ్వరి, పంచాయతీ రాజ్ ఎఈ సాయి తేజ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సర్పంచ్ లు బోయిని హరిన్ కుమార్,వెల్లుట్ల మేఘన నగేష్,సాయికిరణ్,గంగి రమేష్,జీవన్,సుమయా బేగం అతిక్,నాయకులు ఆకాష్, లోక్యా నాయక్,నాగభూషణం గౌడ్, తాటిపల్లి సరస్వతి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో అంకితభావం

# చూపాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి27: ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన 'భూ భారతి'లో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న సర్వేయర్లు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో, రెండవ విడతలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 65 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ప్రభాకర్‌తో కలిసి ఆయన ధ్రువపత్రాలను, లైసెన్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు, భూ రికార్డుల ప్రక్షాళనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన సేవలు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిందని వివరించారు. రెండవ విడతలో కఠినమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 65 మంది అభ్యర్థులు తమ విధులను పూర్తి అంకితభావంతో నిర్వహించాలని కోరారు. క్షేత్రస్థాయిలో భూముల కొలతలు, రికార్డుల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త



వహించాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు . అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారంలో సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎంపికైన వారు వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే విభాగం అధికారులు, సిబ్బంది, శిక్షణ పొందిన సర్వేయర్లు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల కాలనీ వాసులను న్యాయం చేయాలి..

**- పేదల గుడిసెలు కొలిచివేత దుర్మార్గం- కాంగ్రెస్ ప్రభుత్వం అసలు స్వరూపాన్ని బయటపెట్టింది- సి పి ఐ ఎమ్ ఎల్ న్యూ దేమోక్రసి పార్టీ వైరా ఇన్చార్జి భూక్య శివ నాయక్**

కారేపల్లి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 27 వెలుగుమట్ల కాలనీ వాసులను న్యాయం చేయాలని సి పి ఐ ఎమ్ ఎల్ న్యూ దేమోక్రసి పార్టీ వైరా ఇన్చార్జి భూక్య శివ నాయక్ అన్నారు. వెలుగుమట్ల కాలని ని న్యూ డెమోక్రసీ నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూములు 10 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చేయడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అశోక్ అన్న వర్గం తీవ్రంగా ఖండిస్తుంది. ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని ఎలుగుమట్ల లో ఉన్న 62 ఎకరాల బోధన్ భూముల లో నివసిస్తున్న సుమారు 600 వందల మంది నీరు పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి జెసిబిల సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అనుమాశం. ప్రజాస్వామ్యాన్ని అవమానం పరిచి చర్య అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఆశులు స్వరూపాన్ని బయట పెట్టిందని మండిపడ్డారు. హైదరాబాదులో ఏర్పాటు చేసిన హైడ్రా వలె ఖమ్మంలో కూడా ప్రభుత్వ



నివాసులపై దాడి చేశారు.... ఒక పేదవాడు 80 గజాల ప్రభుత్వ భూమిలో గుడిసె వేసుకుంటే నిర్దాక్షిణ్యంగా పీకేసిన నిర్దాక్షినీయకంగా నేటి పాలకులు. ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి నిరుపేద కుటుంబాలు పై దాడి చేయడం సరైన పద్ధతి కాదని సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ పార్టీ అశోక్ అన్న వర్గం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర బుచ్చయ్య, దంతాల నారాయణ, జ్యోతి, సిహెచ్ రాములు, నందిని, రాణి తదితరులు పాల్గొన్నారు.

# విత్తనపత్తి రైతులకు న్యాయం చేయాలి

**-గత సంవత్సరం పంట కు జీవోటీ ఫలితాల్లో 80శాతం పైగా వచ్చిన వాటికి పేమెంట్ ఇవ్వాలి. - పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా రేట్లు పెంచాలి-వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కలిసిన వినతి పత్రం అందజేసిన-తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత- ఎన్ హెచ్ పి ఎస్ చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా లో ఎదుర్కొంటున్న విత్త నపత్తి రైతు సమస్యలను పరిష్కరించి తక్షణమే రైతు లకు న్యాయం చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డి మాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాదులోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ మరియు రైతు సంక్షే మ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని మొన్నజ రిగిన రైతు సంఘర్షణ సభలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతుల ఆకాంక్ష మేరకు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు స్పందించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గతంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు కమీషన్ సమావేశంలో 80 శాతం జీవోటీ ఫలితాల్లో వచ్చిన విత్తన పత్తికి పేమెంట్ ఇస్తామని వ్యవసాయ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి సమక్షంలో విత్తన పత్తి కంపెనీలు మరియు ఆర్గనైజర్లు హామీ ఇచ్చారని, ప్రస్తుతం ఇప్పటి వరకు ఆ హామీ ఎలాంటి కొలికి రాలే దని స్పష్టం చేశారు. పెరిగిన పెట్టుబడులకు అనుగు ణంగా విత్తన పత్తి ప్యాకెట్ పై రెట్లు పెంచాలని, సకాలం లో 80 శాతం జీవోటీ ఫలితాల్లో వచ్చిన వాటికి వెంటనే రైతులకు పేమెంట్



ఇవ్వాలని కోరారు. కంపెనీలు ఖచ్చి తంగా రైతులతో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సమస్యలను వివ రించగా రైతు కమిషన్ సానుకూలంగా స్పందించినట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ తెలిపారు. త్వరలోనే గద్వాలలో మరో సమావేశం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఏండ్ల కల హుబ్లీ ఎక్స్ప్రెస్ ట్రైన్

# స్టాఫ్ జెండా ఊపిన ఎంపీ,ఎమ్మెల్యే





బషీరాబాద్ ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్) బషీరాబాద్ మండల ప్రజలు కోసం నవాంద్గి రైల్వే స్టేషన్ లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు బండి నిలుపుటకు ఏండ్ల కల ను శుక్రవారం నాడు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, హుబ్లీ ఎక్స్ప్రెస్ ట్రైన్ నిలుపుటకు జెండా ఊపి ప్రారంభం చేశారు. ఈ సందర్భంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజల కోసం హుబ్లీ ఎక్స్ప్రెస్ ట్రైన్ ఆపాలని వివేకానంద యువత,ఉపాధ్యాయుల సంఘం,మండల నాయకులు, మండల ప్రజలు,ఆర్ఎంపీ డాక్టర్ జయరాం చారి ఎన్నో ప్రయత్నాలు చేసి 25 రోజులు రిలే నిరహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు బండి నవాంద్గి రైల్వే స్టేషన్ లో ఆపుతానని ఎన్నికలలో హామీ ఇచ్చాను.ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని అన్నారు. బషీరాబాద్ గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కి శాల్వా,పూలమాలతో సన్మానం చేశారు.మండల ప్రజలు ఎంపీ,ఎమ్మెల్యే లకు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కులకర్ణి,గ్రామ సర్పంచ్ వేంకటేష్ మహారాజ్,మర్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి,బీజేపీ పార్టీ బీజేవైఎం అధ్యక్షులు ప్రశాంత్,మాజీ జడ్పీటీసీ రాకేస్ మహారాజ్,మాజీ సొసైటి మాజీ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసద్,మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్, యాలాల్ మండల్ మాజీ ఎంపీపీ బాలేష్ గుప్త,వివిధ గ్రామల సర్పంచ్లు,మండల నాయకులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు పథకాలు-కలెక్టర్ గరిమ అగ్రవాల్

బోయినపల్లి, ఫిబ్రవరి -- 27:మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆద్వర్యంలో బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో రూ. 8 లక్షల 91 వేలతో మంచినీటి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, శుక్రవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శ్రీనివాస్, ఎన్ ఎఫ్ డీబీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కన్నప్ప, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎస్వీ మురుగన్, జిల్లా మత్స్య అధికారి సౌజన్యతో కలిసి ప్రారంభించారు. నర్సింగాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి అందించారు. అనంతరం చేప పిల్లల పెంపకం చేసే యూనిట్ ను ప్రారంభించారు. చేప పిల్లల ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు చేప పిల్లలకు వేసే దాణా, మందులు, చేపల వేటలో వినియోగించే వలలు, పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. మంచినీటి



చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉపాధి పొందేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని వివరించారు. ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ చొప్పరి రాంచంద్రం, అధికారులు ప్రకాష్ ముత్తు, సునీల్ కుమార్, విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి మండల వ్యవసాయ అధికారి నాగార్జున

కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్):కాల్వశ్రీరాంపూర్ మండల పరిధిలోని రైతులందరూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వ్యవసాయ పథకలు లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున శుక్రవారం సూచించారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన విధానాల ప్రకారం రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన వారికి మాత్రమే ప్రభుత్వాలు అందించే వ్యవసాయ పథకాలతో పాటు పిఎం కిసాన్ ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా ఉంటే భవిష్యత్తులో పథకలు లబ్ధి పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతులు ఆలస్యం చేయకుండా సమీపంలోని వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.రైతులు అవసరమైన ఆధార్ కార్డు,ఆధార్ కార్డు లింక్ ఉన్న మొబైల్ తో వ్యవసాయ కార్యాలయానికి రావాలని సూచించారు.అలాగే మీ పరిధిలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.మీ సమీపంలోని మీ సేవలో కూడా



రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ పథకాల లబ్ధి నిరంతరంగా కొనసాగాలంటే రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష- సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్.**



పెద్దపల్లి,ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్):సీఎం కప్ 2025 రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో రాణించిన విద్యార్థులను సన్మానించారు.సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా నుంచి వెళ్లిన వారిలో 4 బంగారు పతకాలు,8 వెండి పతకాలు,10 కంచు పతకాలు గెలుచుకున్నారని జిల్లా యువజన క్రీడాధికారి ఏ.సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,పేట ప్రెసిడెంట్ సురేందర్,పేట రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి,ఆర్చరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్,వివిధ క్రీడల కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మాటల్లోనే సేవా ఉంది ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చెప్పిన మాటలో సేవా భావన దాగి ఉందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గిరిజనుల ఆర్యాదదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గ స్థాయి కార్యక్రమంను బాన్సువాడ పట్టణం భారత్ గార్డెన్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, శ్రీ రాంరావ్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. బోగ్ బండర్ నిర్వహించారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ భారత దేశంలో గిరిజన జాతికి ప్రత్యేకత ఉందన్నారు. గిరిజన జాతి ఇతరులకు మోసం చేయారన్నారు. గిరిజనుల కోసం నియోజకవర్గంలో గురుకుల పాఠశాలను, హాస్టలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గిరిజనులకు అధికారులతో మాట్లాడి పోడు పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కోపిశెట్టి కిరణ్మయి, బీర్కూర్ ఏఎంసీ చైర్మన్ దుర్గం శ్యామల, బాన్సువాడ తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, ఎంపీడీవో




ఆనంద్, నసురుల్లాబాద్ తహసీల్దార్ సువర్ణ, బీర్కూర్ తహసీల్దార్ సవాయి సింగ్, ఎంపీడీవో శ్రీనిధి, కోటగిరి తహసీల్దార్ గంగాధర్, ఎస్టి హాస్టల్ వార్డెన్ విజయభారతి, ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భానోత్ మోహన్ నాయక్ ,ఆల్ ఇండియా బంజారా శక్తి పీట్ ప్రధాన కార్యదర్శి బధ్య నాయక్, ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ నరేష్ రాథోడ్, ఎస్టీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్, మాజీ ఎంపీపీ పాల్త్య విట్టల్, మాజీ సర్పంచ్ ప్రేమ్ సింగ్, పాల్గొన్నారు.

# సిరిసిల్లలో విలేకరుల సమావేశం

**మోకాళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయవద్దు: మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్**



సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 27, ప్రజాదర్బార్ : మోకాళ్ల నొప్పుల సమస్యతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కరీంనగర్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ మరియు ఆర్థోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రాకేష్ సూచించారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మోకాళ్ల నొప్పులు వయోవృద్ధులకే పరిమితం కాకుండా యువతలో కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఎక్కువసేపు నిలబడటం, అధిక బరువు, క్రీడలలో గాయాలు, కాల్షియం లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు. ప్రారంభ దశలోనే సరైన వైద్యం తీసుకుంటే శస్త్రచికిత్స అవసరం లేకుండానే మందులు, ఫిజియోథెరపీ ద్వారా సమస్యను తగ్గించుకోవచ్చని చెప్పారు. మోకాళ్లలో వాపు, కదిలించేటప్పుడు చప్పుళు వినిపించడం, మెట్లు ఎక్కేటప్పుడు నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. సమస్య తీవ్రస్థాయికి చేరుకుంటే ఆర్థోస్కోపీ వంటి ఆధునిక చికిత్సల ద్వారా త్వరగా కోలుకునే అవకాశముందని పేర్కొన్నారు. లో ఆధునిక పరికరాలతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం, బరువు నియంత్రణ ద్వారా మోకాళ్ల సమస్యలను తగ్గించుకోవచ్చని సూచించారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, లక్ష్మీరాజం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలి.. ఆపత్కాలంలో తోటి వారికి సాయపడాలి..

## - యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి- మంథని సీఐ రాజు గౌడ్

మంథని,ఫిబ్రవరి27,(ప్రజాదర్బార్ )ప్రతి పౌరుడు సమాజంలోని మంచి చెడులను గమనిస్తూ ముందుకు వెళ్లాలని,. సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని మంథని సీఐ రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన అరేయ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంథని డివిజన్ లోని డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేపించడంతోపాటు వారికి కళ్ళజోళ్ళు సైతం ఉచితంగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంథని రాజు గౌడ్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్య తాయుతంగా మెలగాలని తోటి వారికి సాయపడేలాగా ఉండాలన్నారు. ఆపత్కాలంలో ఎవరైనా ఉంటే వారికి సాయపడటం వల్ల మంచి జరుగుతుందని గాయపడ్డ వారికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని గోల్డెన్ టైంలో ఆసుపత్రిలో చేర్పిస్తే చేర్పించిన వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం సైతం అందించేలాగా చూస్తామన్నారు. ప్రభుత్వాలు దీనికోసం ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోవడంతో తమ కుటుంబాలు సైతం రోడ్డున పడ్డాయని వివరించారు. వాహనదారులు సైతం వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించి నడపవద్దని దీనివలన అనేక ప్రమాదాలు జరుగుతున్నా



యన్నారు. ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టడం జరిగిందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత మరింత బాధ్యతగా మెలగాలన్నారు .సమాజం పట్ల గౌరవం పెంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదివిస్తున్న క్రమంలో పిల్లలు చెడు అలవాట్లకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన గురై ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని యువత గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని,ముత్తారం,రామగిరి ఎస్సైలు సాగర్,రవి కుమార్,శ్రీనివాస్ లతో పాటు డ్రైవర్లు,పోలీస్ సిబ్బంది ఉన్నారు..

# ఆధునిక సాంకేతికతతో మెరిసిన కడ్తాల్ “ప్రగతి” విద్యార్థుల విజ్ఞాన మేళా

## సరికొత్త ఆలోచనలు భవిష్యత్తుకు పునాదులు-మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి.





.కడ్తాల్ ప్రజాదర్బార్ ప్రతినిధి ఫిబ్రవరి 27:కడ్తాల్ గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన “విజ్ఞాన మేళా --2026” చూడముచ్చటగా ఉందని మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.శుక్రవారం ప్రారంభం అయిన మేళాను స్థానిక నేతలతో కలిసి సందర్శించారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన వినూత్న సైన్స్ నమూనాలు విద్యార్థుల యొక్క విజ్ఞానాన్ని కనబరుస్తున్నాయని అన్నారు. చిన్నారుల సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం ప్రతి స్టాల్‌లో స్పష్టంగా కనిపించిందని, విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టుల్లో సౌరశక్తితో నడిచే నీటిపారుదల యంత్రం, ఆటోమేటిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్, స్మార్ట్ సిటీ నమూనా, వర్షపు నీటి సంరక్షణ విధానం, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానాల మాదిరి వినూత్న ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అన్నారు.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందించిన ఈ నమూనాలు గ్రామీణాభివృద్ధికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని విద్యార్థులను కోరారు. పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థుల కృషి స్పష్టంగా కనిపిస్తుందని వారిని అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వీరు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మొత్తం మీద కడ్తాల్ గ్రామంలో నిర్వహించిన విజ్ఞాన మేళా--2026 విద్యా రంగంలో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపిందని, తను చదువుకున్న పాఠశాల లో విజ్ఞాన మేళాను సందర్శించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సువర్ణగోవర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, గంపా శ్రీనివాస్ గుప్తా,సిద్దిగారి వెంకటేష్, కంబాల అంజి,ముస్లి మహేష్,సురేష్,శ్రీను,రాజేష్ పాల్గొన్నారు.

# విద్యాభివృద్దే సమాజ నిర్మాణానికి మూలదారం :ఈటెల రాజేందర్




నాచారం, ఫిబ్రవరి 27 ( ప్రజాదర్బార్ ) - మల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్లో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎం పై ఈటల రాజేందర్ , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారం అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్య అందించాలనే లక్ష్యంతోఈనిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి టెక్నీప్ ఎఫ్ ఎం సి సంస్థ స్పాన్సర్‌గావ్యవహరించగా, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ భాగస్వామిగా ఉంది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో పై కలెక్టర్ కు ఫిర్యాదు




ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27: ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో పలు సర్వే నెంబర్లకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా గుంటల్లో రిజిస్ట్రేషన్ చేశారని ఇబ్రహీంపట్నం తహసిల్దార్ పై భూముల పరిరక్షణ సమితి ప్రతినిధులు ఆరోపణలు చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పర్యవేక్షణ లేకుండా గుంటలలో రిజిస్ట్రేషన్లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఫామ్ ల్యాండ్ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వెంచర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం తహసిల్దార్ సునీతను వివరణ అడగగా ఈ విషయంపై నా దృష్టికి ఎవరు తీసుకు రాలేదని ఎలాంటి నోటీసులు అందలేదని తెలిపారు.




# రిజిస్టర్ చిట్స్ ముసుగులో కోట్ల మోసాలు-అమాయకుల పొదుపులు ఆవిరి

## నమ్మకం నెత్తిన పెట్టి డబ్బులు దోచుకునే చిట్‌ఫండ్ దందాలకు చెక్ వేయాలి చట్ట అవగాహనతోనే ప్రజలకు రక్షణ









జగిత్యాల, ఫిబ్రవరి 27,(ప్రజాదర్బార్) చిట్ ఫండ్స్ మోసాలు లభో దిబో మంటున్న బాధితులు పట్టించుకోని ప్రభుత్వం కోట్ల రూపాయలలో నష్టం లిఫ్ట్ చేసి సంవత్సరాలు గడుస్తున్నా కానీ రాని వైనం బ్రాంచ్ మేనేజర్లు, ఏ ఓ ఏజెంట్లు కుమ్మకు చీట్స్ రిజిస్టర్ కూడా మౌనం భాదితులకు డబ్బులు ఇవ్వకుండా తిరుగుచున్న సిబ్బంది రిజిస్టర్ చీట్స్ యజమానులు బౌన్సర్లను పెట్టుకొని చిట్టిలు కట్టిన వారిని బెదిరింపులు చీట్స్ యజమానుల పిల్లలు కోట్లు పెట్టీ విదేశాలలో చదువులు కానీ చిట్టిలు కట్టిన వారి పిల్లలు రూపాయలు లేక ప్రభుత్వ పాఠశాలలో చదువుఉంటున్న వైనం రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడి సంపాదించుకొని చదువులకు పెళ్ళిలకు, అనారోగ్యంతో ఉన్న పెద్దవారికి ఆసుపత్రి లలో అవసరం కు ఉపయోగ పడతాయి అని అనుకోని రిజిస్టర్ చిట్టిలు అని చిట్టిలు కట్టితే చిట్ ఫండ్ యజమానులు చిట్స్ కట్టిన ప్రజలను మోసం చేసి ఇవ్వకుండా తిరుగుతున్నారు కట్టిన వారిని రోడ్డు పాలు చేసిన వైనం చాలా కంపెనీలు చిట్ ఫండ్స్ అన్ని జిల్లాలో బ్రాంచ్ లు ఓపెన్ చేసి చిట్స్ కట్టించుకొని ఇవ్వకుండా తీరుగుతున్నారు బ్రాంఛ్ లలో పని చేసే సిబ్బంది ముందుగానే చిట్టిలు ఎత్తుకొని వాళ్ళు సేఫ్ సైడ్ గానే వున్నారు చిట్ ఫండ్ యజమానులు వారు వారి భార్య పిల్లలతో జల్సాలూ చేస్తూ తిరుగుతున్నారు అని బాధితులు పేర్కొంటున్నారు ఇలాంటి చిట్ ఫండ్ సంస్థలు తెలంగాణ లో చాలానే ఉన్నాయి చిట్ ఫండ్ లోడబ్బులు కట్టి చిట్టి అయిపోయి ఏండ్లు గడుస్తున్నా కానీ డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్నారు వీల్లపై కోర్ట్ లలో కేసులు వేస్తే రాకుండా తప్పించుకు తిరుగుతున్నరూ .చిట్ ఫండ్ యజమానులను గట్టిగా అడిగితే బౌన్సర్లను వెంట బెట్టుకొని దౌర్జనాలకి దిగిన వైనాలు అనేకం అలాగే హెడ్ ఆఫీసులకి వెళ్లి అడిగితే బాధితులకు అక్కరకు రాని పనికి రాని ఆ ప్లాట్స్ పై లోన్స్ ఉన్న ప్లాట్లను అంటగడుతున్నారు తీరా తీసుకుందాం అని అనుకుంటే అట్టి ల్యాండ్స్ పై లోన్స్ ఉండి రిజిస్ట్రేషన్ లు కావడం లేదు కొన్ని భూములు ఎల్ ఆర్ ఎస్ లేక నాళాలు వద్ద ఉండి రిజిస్ట్రేషన్ కావడం లేదు అని బాధితులు పెరుకొంటున్నారు ఇట్టి విషయం పై ఉమ్మడి జిల్లా చిట్స్ రిజిస్ట్రార్ గారికి లేక ద్వారా విన్నవించుకుంటే వారు కంపాలెంట్ తీసుకొని దానిపై యాక్షన్ తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూస్తూ ఊరుకున్నారు ఈ చిట్స్ రిజిస్ట్రార్స్,చిట్ ఫండ్ యజమానులు కుమ్మకై లక్షల రూపాయల డిపాజిట్లను యజమానులకు ఇచ్చారు దీనిపై విచారణ చేసి ప్రభుత్వం సంబంధిత అధికారిని సస్పెండ్ చేయడం జరిగింది కానీ ఇప్పటివరకు బాధితులకు న్యాయం జరుగలేదు దీనిపై వరంగల్ సిపి కి బాధితులు విన్నవించుకోగా అప్పటి సిపి ఇప్పటి హైడ్రా చెర్మెన్ గా వున్న రంగనాథ్ బాధితుల పక్షాన ఉండి వారిని పిలిపించి అడిగితే త్వరలో ఇస్తాను అని చెప్పి ఇప్పటికి కూడా ఇవ్వకుండా తప్పించుకు తెరుగుతున్న యజమానులు డైరెక్టర్లు తదుపరి బాధితులు వెళ్లి యజమానులపై కేసులు పెట్టి ఎఫ్ ఐ ఆర్ లు బుక్ చేసి చైర్మెన్ ను డైరెక్టర్ల ను జైలుకు పంపారు కానీ వారిలో కొందరు బయట ఉన్న డైరెక్టర్లు వారికి బెయిల్ తెచ్చి వారిని బయటకు తీసుకువచ్చారు చిట్ ఫండ్ చైర్మెన్ యజమానులు డైరెక్టర్లు బెయిల్ పై వచ్చి ఎండ్లు గడుస్తున్నా కానీ బాధితులకు న్యాయం చేయలేరు. యజమానులు,డైరెక్టర్లు జైల్ నుంచి వచ్చిన తరువాత ఒక వీడియో విడుదల చేసి మీకు ఒక నెలలోపు డబ్బులు ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా కనబడకుండా అండర్ గ్రౌండ్ లలో వుంటున్నారు ఇక మీదట అయిన ప్రభుత్వం స్పందించి బాధితుల పక్షాన ఉండి తగు న్యాయం చెయ్యాలని బాధితులు కోరుకుంటున్నారు. వివిధ జిల్లాల్లో నెలకొలిపిన అక్షర చిట్ ఫండ్ మేనేజర్లు రిజిస్టర్ చిట్స్ అని చెపుతూ చిట్టీలు చేపించుకొని తప్పించుకు తిరుగుతున్న లక్షల కోట్లు దండుకొని బోర్డ్స్ తిప్పేస్తున్న సంస్థలు, బాధితులకు న్యాయం చెయ్యాలని ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు ప్రభుత్వం చొరవ తీసుకుని ఆదుకోవాలని బాదితులు వేడుకుంటున్నారు.చిట్ ఫండ్స్ లలో పొదుపు చేయండి మీ డబ్బులు ఎక్కడ పోవు అని నమ్మించి సభ్యులను చేర్చుకొని డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్న యజమానులు అక్షర చిట్ఫండ్ మెయిన్ ఆఫీస్ హనుమకొండ అని చెపూ జగిత్యాల పట్టణంలో 2018లో బ్రాంచ్ ఆఫీస్ ను ఓపెన్ చేసి దాదాపు 1500 మందిని సభ్యులుగా చేర్చుకొని ఒక లక్ష నుండి 10 లక్షలు చిట్టిలు చేపించుకొని చిట్టిల గడువు అయిపోయినా కానీ చిట్టీలు ఎత్తుకొనిన వారికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకుంటూ తిరుగుతున్న యజమాన్యం, బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్, అకౌంట్ ఆఫీసర్స్ అక్షరచిట్ ఫండ్స్ లో అవసరాలకు ఉపయోగపడతాయని రిజిస్టర్ చిట్టి అని మేము చిట్టిలోని చేస్తే ఇప్పటివరకు కూడా ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న వైనం జగిత్యాల అక్షర చిట్ఫండ్ బ్రాంచ్ మేనేజర్ అయినటువంటి వంగల తిరుపతి ఇక్కడ జగిత్యాల్లో బ్రాంచ్ ని ఓపెన్ చేసాము అక్షరాల్లో పొదుపు చేయండి చేయండి బంగారు భవిష్యత్తును ఎంచుకోండి అని చెప్పి సభ్యులచే చిట్టీలు చేపించుకొని చిట్టిల గడువు అయిపోయినా గాని రూపాయలు ఇవ్వకుండా పబ్బం గడుపుతున్నారు ఒక జగిత్యాల బ్రాంచ్ లోనే దాదాపు 2కోట్ల పైనే డబ్బులు ఇవ్వాలిసి ఉండగా ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్నరు కానీ ఇవ్వటం లేదు జగిత్యాల బ్రాంఛ్ మేనేజర్ తనకు రావాలిసిన రూపాయలను ముందుగానే తీసుకుని ఇంకా రావాలిసి ఉంటే భూమిని రిజిస్ట్రేషన్ చేపించుకొని తప్పించుకు తిరుగుతున్నాడు అని బాధితులు అనుకుంటున్నారు. ఇట్టి విషయాన్ని చిట్టి రిజిస్టర్ కి ఒక విన్నపం నీ సమర్పించడం జరిగింది అని బాధితులు చెప్పారు అట్టి దరఖాస్తు లో రిజిస్టర్ కి అక్షర కు సంబంధించిన అక్షర చిట్ ఫండ్స్ వారి డిపాజిట్ రూపాయలు డబ్బులను వారికి ఇవ్వద్దు అని దరఖాస్తు ఇస్తే దానిని పక్కన పెట్టి వారిడిపాజిట్ డబ్బులని యజమానులకు ఇవ్వడం జరిగింది అని బాధితులు వాపోతున్నారు.రిజిస్టర్ చిట్టీలు చేస్తే డబ్బులు ఎక్కడకు పోవు అని చెప్పి పొదుపు చేసుకుంటే తీరా యాజమాన్యాలు బోర్డు తిప్పేసి డబ్బులు కట్టిన సభ్యులకు ఇవ్వకుండా తప్పించుకో తిరుగుతున్నారు.ఇట్టి విషయాన్ని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ కి మోసపోయిన అక్షర బాధితులు అందరూ కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు రిజిస్టర్ చిట్టీలు కడితే 18% జిఎస్టి పోగా డబ్బులు ఎక్కడికి పోవు అని కట్టితే ఇప్పుడు వరకు కూడా డబ్బులు రాలేని వైనం జగిత్యాల బ్రాంచ్ తో పాటు ఇతరత్రా బ్రాంచీల యందు మేనేజర్లు అకౌంట్ ఆఫీసర్లు,సిబ్బంది తప్పుడు సమాచారం ను చిట్స్ రిజిస్టర్ కు,సబ్యులకు అందించి చిట్టిలు చేయించికుని అట్టి చిట్టిలను ప్రభుత్వ ప్రభుత్వ చిట్స్ రిజిస్టర్ వద్ద ఎన్రోల్ చేయకుండా చిట్టీలు చేయించి వారికి తప్పుడు సమాచారాన్ని ఇచ్చి చిట్టి లు చేసినారు కానీ ప్రభుత్వం నకు రావాలిసిన జి ఎస్ టి ని ఎగ్గొట్టి సబ్యులకు డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతూన్నారు డబ్బులు వారి వద్ద పెట్టుకొని ఇవ్వకుండా వారి వారి పబ్బం గడుపుకొని మా కడుపుని కొడుతున్నారు అని బాధితులు వాపోతున్నారు ఇట్టి విషయమును సమాచార హక్కు చట్టం 2005 6/1 సెక్షన్ ద్వారా రిజిస్టర్ వారిని సమాచారాన్ని బాధితులు అడగగా కొంతమేరకు సంచారాన్ని అందించారు అని చెపుతున్నారు అట్టి సమాచారంను అనుసరించి వారు చేస్తున్న మోసాలను వివరిస్తూ చిట్స్ ఫండ్స్ రిజిస్టర్ కరీంనగర్ కి దరఖాస్తు చేస్తూ వారికి వచ్చే డిపాజిట్ నిలుపుద చేయమని విడుదల చేయవద్దని కోరడం జరిగింది అయిన కానీ చిట్స్ రిజిస్టర్ వారు వారికి రిలీజ్ చేయడం జరిగింది ఇట్టి విషయంలో వారిని ప్రశ్నించగా దానికి సంబంధించిన అధికారిని 2023 సంవత్సరం నవంబర్ ఒకటో తారీఖున అధికారిని సస్పెండ్ చేయడం జరిగింది చిట్ ఫండ్ మోసాల గురించి వరంగల్ పోలీస్ కమిషనర్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ లకు దరఖాస్తు కూడా చేయడం జరిగింది అప్పుడు వారు స్పందించి వారిని అరెస్ట్ చేసి జైల్ కి పంపించారు ఛైర్మెన్ జైల్ నుండి బెయిల్ పై తిరిగి వచ్చి మీ అందరికి డబ్బులు ఇస్తాం అని చెప్పి ఇప్పటి వరకు కూడా జాడ పత్తా లేకుండా పోయాడు డబ్బుల విషయాన్ని జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ వంగల తిరుపతి ని డబ్బులు గురించి అడగగా సరైన సమాచారం ఇవ్వకుండా జవాబు దారిగా ప్రవర్తించకుండా మాపై దురుసుగా ప్రవర్తిస్తు మాపైన పోలీస్ స్టేషన్లో తప్పుడు కేసులు పెడతానంటు బెదిరింస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అని బాధితులు వాపోతున్నారు సబ్యులకు చిట్టి డబ్బులు మెయిన్ బ్రాంచ్ నుండి బ్రాంచ్ ఆఫీస్ కు రావడం జరిగింది అట్టి రూపాయలను బ్రాంచ్ అకౌంట్ ఆఫీసర్ తనకు డబ్బులు వచ్చే ఉన్నావని అట్టి రూపాయలను సబ్యులకు ఇవ్వకుండా తాను తీసుకోవడం జరిగినది అలాగే అక్షర చిట్ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ హనుమకొండ చైర్మెన్ అయినటువంటి పైరాల శ్రీనివాసు రావు పై కొందరు వేసిన కేసులలో జైలుకు వెళ్లి బెయిల్ పై తిరిగి వచ్చి రెండు మూడు నెలలో మీ అందరికీ డబ్బులు ఇస్తామని నమ్మించి మాకు కనిపించకుండా తప్పు ఎందుకు తిరుగుతున్నాడు వారికి రావలసిన డబ్బులు వసూలు చేసుకుంటే వారికి ఉన్న ఆశలను చూపిస్తూ అమ్మిన తర్వాత ఇస్తామని కట్టిన వారికి ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్న చిట్ఫండ్ మరియు అనధికార టౌన్షిప్ లు వ్యాపారలు చేస్తూ వాటి ద్వారా వచ్చిన డబ్బులతో వారి పిల్లలను విదేశాలలో చదివిస్తున్నారు అని తెలిసింది రిజిస్టర్ చిట్స్ అని చెప్పి మాచే చిట్స్ చేయించుకుని కొన్ని సంవత్సరాల పైన అయినా గాని ఇప్పటివరకు ఎత్తుకున్న రూపాయలు ఇవ్వకుండా తిరుగుతున్న యజమాన్యం జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ బ్రాంచ్ అకౌంట్ ఆఫీసర్,స్టాప్ ఏజెంట్లు అందరూ కలసి మీరు కేసులు వేస్తే మీకు డబ్బులు వేస్తే మీకు డబ్బులు రావు అంటూ బెదిరింపులకు పాల్పడుతూ ప్రచారం చేస్తున్నారు ఇట్టి చర్యలను ఆపటం కొరకే సత్వరమే చైర్మెన్ పేరల శ్రీనివాసరావు డైరెక్టర్స్ పేరాల శ్రీవిద్య, పుప్పాల రాజేందర్ పేరాల శ్రీనివాస్ బామ్మర్ది కొండలరావు,జగిత్యాల బ్రాంచ్ వంగళ తిరుపతి,అకౌంట్ ఆఫీసర్, స్టాప్ ఏజెంట్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు అక్షర చిట్ఫండ్స్ పేరు మీద సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు సత్వరమే న్యాయం చేయగలరని బాధితుల పక్ష బాధితులు అందరు కోరుకుంటున్నారు తెలంగాణలో చోటు చేసుకున్న చిట్‌ఫండ్ వ్యవహారం ప్రజల పొదుపు సంస్కృతికి పెద్ద దెబ్బగా మారింది. రిజిస్టర్ చిట్స్ ప్రభుత్వ అనుమతి, పదెనిమిది శాతం పన్ను చెల్లింపు అంటూ నమ్మకాన్ని పెంచి వేలాది మంది మధ్యతరగతి, కార్మికులు, చిన్న వ్యాపారులను సభ్యులుగా చేర్చుకుని కోట్ల రూపాయలు సేకరించి, గడువు ముగిసినా డబ్బులు చెల్లించకుండా తప్పించుకుంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ ప్రధాన కార్యాలయం అక్షర చిట్ ఫండ్స్ పేరుతో జగిత్యాలలో ప్రారంభమైన శాఖ ద్వారా సుమారు వెయ్యిన్నర మంది సభ్యుల నుండి ఒక లక్ష నుండి పది లక్షల వరకు చిట్టీలు నిర్వహించి, దాదాపు రెండు కోట్ల రూపాయల పైగా బకాయిలు ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం బాధితుల వేదనగా మారింది.చిట్‌ఫండ్ అనేది సాధారణ ప్రజలకు అత్యవసర సమయాల్లో ఉపయోగపడే పొదుపు పద్ధతి. కానీ అదే వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ, ప్రభుత్వ నమోదు పేరుతో చిట్టీలు నిర్వహించి వాటిని అధికారికంగా నమోదు చేయకుండా నడపడం, పన్నులను ఎగ్గొట్టడం, సభ్యులకు తప్పుడు సమాచారం అందించడం వంటి చర్యలు నేరపూరితమైనవి. బాధితులు సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం వివరాలు కోరగా కొంత సమాచారం లభించినప్పటికీ, డిపాజిట్ నిలిపివేయాలని చేసిన వినతులను పట్టించుకోకుండా నిధులు విడుదల చేయడం మరింత అనుమానాలకు తావిస్తోంది.పోలీసులకు ఫిర్యాదులు, అరెస్టులు, బెయిల్‌పై విడుదలలు జరిగినప్పటికీ, డబ్బులు మాత్రం సభ్యుల చేతికి రాకపోవడం బాధితులను ఆర్థికంగా, మానసికంగా కుంగదీస్తోంది. కేసులు వేస్తే డబ్బులు రావని బెదిరింపులు, పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసులు పెడతామనే హెచ్చరికలు ప్రజాస్వామ్య వ్యవస్థపై సవాల్‌లా నిలుస్తున్నాయి. ఇది కేవలం ఒక సంస్థ సమస్య కాదు చిట్‌ఫండ్ రంగంలో పారదర్శకత లేకపోతే సాధారణ ప్రజల కష్టార్జిత సొమ్ము ప్రమాదంలో పడుతుందని గుర్తించాల్సిన అవసరం ఉంది.చిట్‌ఫండ్ వ్యవహారాలు భారతదేశంలో చిట్ ఫండ్స్ ఆక్ట్, 1982 ప్రకారం నియంత్రితమవుతాయి. ఈ చట్టం ప్రకారం ప్రతి చిట్ తప్పనిసరిగా సంబంధిత జిల్లా రిజిస్ట్రార్ వద్ద నమోదు చేయాలి, భద్రతా డిపాజిట్ ఉంచాలి, సభ్యులకు పూర్తి వివరాలు అందించాలి. అదేవిధంగా మోసపూరిత కార్యకలాపాలపై బి ఎన్ ఎస్ 2023 కింద కఠిన చర్యలు తీసుకునే వీలుంది. అయినప్పటికీ, చట్ట అమలు పటిష్టంగా లేకపోతే ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతూనే ఉంటాయి.ప్రజలు చిట్‌లో చేరే ముందు సంస్థ నమోదు ధృవీకరణ పత్రాలు,ప్రతి చిట్‌కు సంబంధించిన నమోదు సంఖ్య, రిజిస్ట్రార్ అనుమతి, ఆర్థిక లెక్కలు పరిశీలించాలి. వంటి మాటలు మోసాలకు మొదటి అడుగు కావొచ్చు. ప్రభుత్వ శాఖలు కూడా సమయానుకూల తనిఖీలు నిర్వహించి, డిపాజిటర్ల రక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి.బాధితులు కోరినట్లుగా, సంస్థ పేరుతో సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవడం సమంజసం. అదే సమయంలో ప్రజలకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అత్యవసరం.ఈ సంఘటన మనకు ఒక గాఢమైన పాఠం చెబుతోంది పొదుపు అంటే నమ్మకం, కానీ నమ్మకం అంధంగా ఉండకూడదు. చట్టపరమైన భద్రతను నిర్ధారించుకుని, సమగ్ర సమాచారం తెలుసుకుని మాత్రమే పెట్టుబడులు పెట్టాలి.

# భారీ వాహన చోదకులకు ఉచిత కంటి పరీక్షలు

**- సైబరాబాద్ పోలీసుల ఫేజ్ - XX 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు**

**చందానగర్ ఫిబ్రవరి 27 ( ప్రజా దర్బార్ ) :** ?రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) ఆధ్వర్యంలో గచ్చిబౌలి వట్టినాగులపల్లిలోని ఎంఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈరోజు అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026 ఫేజ్ 2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ తమ ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ద్వారా లారీలు, టిప్పర్, డీసీఎం, బస్సులు తదితర హెవీ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 220 మంది భారీ వాహన చోదకులకు అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు పరీక్షలు నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ యుద్ధాలలో మరణించిన వారి కంటే ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా కంటి చూపు లోపం ఉన్నప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం అధికమని, లాంగ్ డిస్టెన్స్, షార్ట్ డిస్టెన్స్, సైడ్ విజన్ బ్లర్ వంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనకు మన కుటుంబ సభ్యులు ఎంత ముఖ్యమో, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనదారులు కూడా అంతే ముఖ్యమని భావించి ప్రతిఒక్కరూ బాధ్యతతో డిఫెన్సివ్ డ్రైవింగ్ టెక్నిక్స్ పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే పిల్లియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు సంవత్సరాలు పైబడిన పిల్లలకు సైతం ఇది వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చాలామంది హడావిడిలో హెల్మెట్ మర్చిపోయామని లేదా జుట్టు రాలుతుందని ఇతర సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ దూరం, దగ్గర, పక్క వైపు చూసే చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రయాణం సురక్షితమన్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు చిన్నపాటి కంటి సమస్యలనైనా నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆదిమూర్తి, ఎస్సీఎస్సీ సీఈఓ నావెద్ ఖాన్, ప్రిస్టన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, ఆర్సీ పురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, కొల్లూరు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అప్పలనాయుడు, నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు ఆంజనేయులు, గచ్చిబౌలి ట్రాఫిక్ ఆర్ఐ లవ కుమార్ రెడ్డి, భారీ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ సరస్వతీ శిశు మందిరాల పూర్వ వైభవం కోసం దాత లక్ష విరాళంలి



ముధోల్, ఫిబ్రవరి 27(ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ కేంద్రంలోని శిశు మందిరాల అభివృద్ధికి కృషికి పాఠశాల అదనపు గదుల నిర్మాణం నిమిత్తం కీ,శే ఏనుగు రాజారెడ్డి శ్రీమతిఏనుగు వెంకటలక్ష్మి గార్ల కుమారుడు ఏనుగు గంగారెడ్డి వినాయక్ నగర్ భైంసా (నిర్మల్ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు) జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్ శ్రీ సరస్వతీ మందిర్ గుజిరిగల్లి భైంసా పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం కోసం ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. శిశు మందిరాలు సంస్కృతీ, సాంప్రదాయాలు, చదువుతో పాటు విద్యార్థులకు చిన్ననాటినుండి సంస్కారాలతో ముందుకు తీసుకు వెళుతున్నాయని ప్రశంసించారు. సమాజ నిర్మితం కోసం, వ్యక్తినిర్మాణ కార్యంలో జాతిపరమ వైభవ స్థితికి మూల స్తంభాలైన శిశు మందిరాలను భావితరాలకు మొదటి నుండి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. శిశు మందిరాల పూర్వ వైభవం కోసం సహకారం అందించడమే ఆనందదాయకమని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డి శ్రీధర్ , పాఠశాల సహకార్యదర్శి తోటరాము, పాఠశాల ప్రధానాచార్యులు శ్రీరాములగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్ష్యాది

**- నూతన చైర్పర్సన్ కు వేదమంత్రాలతో ఆశీర్వాదం అందజేసిన వేద పండితులు.**

**- పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది**

**సూర్యాపేట, ప్రజాదర్బార్:** సూర్యాపేట మున్సిపాల్ చైర్పర్సన్ గా శుక్రవారం వేదమంత్రాల సాక్షిగా వేద పండితుల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్ష్యాది. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు 15వ ఫైనాన్స్ నిధులు ద్వారా నిధులు విడుదలచేస్తూ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాను అని పట్టణంలోని 48 వార్డుల్లో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం అని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో శానిటేషన్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తాము అని మున్సిపాలిటీలో కలిసినప్పటికీ శివారు ప్రాంతాలు ఇంకా గ్రామాలుగానే ఉన్నాయి అని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఐదేళ్ల పాలనకు అండగా ఉండి సూర్యాపేట పట్టణ నాయకులు, ప్రజలు అందరూ అభివృద్ధికి సహకరించాలి అని కోరారు. ఈ సందర్భంగా బాధ్యతల స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన కౌన్సిలర్లకు, అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున తరలివచ్చి చైర్ పర్సన్ కి శుభాకాంక్షలు తెలిపారు.




# ఆదిలాబాద్ ఎమ్మెల్యే దొంగ నాటకం బయటపడింది..

**- స్వలాభం కోసం కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లాకు అన్యాయం..**

**- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న..**

**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి27:** జఎఱ పరిశ్రమపై ఎమ్మెల్యేకు పట్టింపు లేదు కానీ స్వలాభం కోసం కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లాకు అన్యాయం చేస్తున్నారనీ,జిల్లా ఇంచార్జ్ మంత్రి, కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఏరియల్ సర్వే నిర్వహించడంతో వారి దొంగ నాటకం బయయపడిందని మాజీమంత్రి, ఎతీం జిల్లా అధ్యక్షులు జోగురామన్న ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు, బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్ కలిసి హైదరాబాద్ నుంచి అదిలాబాద్ కు రావాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇండస్ట్రీయల్ పార్క్ కోసం గుట్టు చప్పుడు కాకుండా ఏరియల్ సర్వే జరపడంలో ఆంతర్యం ఏంటని అన్నారు. హైదరాబాద్ నాగ్ పూర్ ఇండస్ట్రీయల్ కారిడార్ ప్రస్తావనలోకి కూడా రావడం లేదన్నారు. వ్యాపారులను మోసం చేసిన చరిత్ర ఎమ్మెల్యే పాయల శంకర్ కు ఉందని..భూ మాఫియాను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి సైతం జిల్లా లో భూములు కొన్నారని, ఈడీ అటాచ్మెంట్ ఉన్న ప్రభుత్వ భూములను కొల్లగొట్టేందుకు ఎమ్మెల్యే సిద్ధం అయ్యారని ఆరోపించారు. సీసీఐ భూములను కాజేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎయిర్ పోర్ట్ పేరిట ప్రజల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, అక్రమ భూముల ఆర్జనలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య చీకటి ఒప్పందం ఉందని మండిపడ్డారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ బినామీ పేర్లతో హాతిఘాట్ వద్ద భూములు కబ్జా చేశారన్నారు. ఈడి ఆధీనంలో ఉన్న భూములను స్థానిక ఎమ్మార్వో ప్రమేయంతో భూదా న్ ఎవరికోసం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ సైతం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ బిజెపి నాయకులు కలిసికట్టుగా సర్వేలు నిర్వహించడం అనుమానాలకు తావుతీస్తుందన్నారు. ఈ విషయంపై ఈడీ తో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, దాసరి రమేష్, జగదీష్, పందిరి భూమన్న, అశోక్ స్వామి, నారెండ్ల నితిన్ రెడ్డి, అడప తిరుపతి,బట్టు సతీష్, వేణు కుమార్, తదితరులు పాల్గొన్నారు,

# రైతుల అభివృదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- 50 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ**

**- ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

**ముధోల్, ఫిబ్రవరి 27(ప్రజా దర్బార్):** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్జాపూర్ గ్రామానికి చెందిన పంచగూడి రాణి, గజ్జి గారి గంగామణి, వాలేగాం గ్రామానికి చెందిన జ్యోతి, వానల్పాడ్ గ్రామానికి చెందిన శకుంతల బాయి లకు రోటవేటర్లు అందజేయగా, కోతల్ గావ్ కు చెందిన సాయినాథ్ రావుకు పవర్ రీడర్ను అందించారు. అదేవిధంగా స్ప్రే పంపులు, రోటవేటర్లు తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం గ్రామీణ వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే చర్యగా భావిస్తున్నారు. పెరుగుతున్న సాగు ఖర్చులు, కార్మికుల కొరత వంటి సమస్యల నేపథ్యంలో స్ప్రే పంపులు, రోటవేటర్ల వంటి పరికరాలు రైతులకు సమయంతో పాటు ఖర్చు తగ్గింపులో సహాయపడే అవకాశముందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తరహా పథకాలు సక్రమంగా అమలు అయితే చిన్న, మధ్య తరహా రైతుల ఉత్పాదకత పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావచ్చన్నారు. పరికరాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై శిక్షణ, సాంకేతిక సహాయం కూడా అందిస్తే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టిన ఎస్సై.. వీరేందర్

**- చిన్నమండవ గ్రామంలోఇసుక రవాణా జరగకుండా చెక్ పోస్ట్**

**- చింతకాని ఎస్సై కి అభినందనలు తెలుపుతున్నగ్రామస్తులు**

**ప్రజా దర్బార్ చింతకాని ఫిబ్రవరి 27.. (ప్రతినిధి)** చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఇసుక ఆక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరేందర్ హెచ్చరించారు... చిన్నమండవ గ్రామంలో రెవెన్యూలి మరియు పోలీస్ సమన్వయంతో మున్నేటిలో ఇసుక రవాణా జరగకుండా జెసిబి సహాయంతో గాడి కోట్టించడం జరిగింది... ఈ సందర్భంగా ఎస్సై వీరేందర్ మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని ఎస్సై తెలిపారు .ఇసుక రవాణా చేసినట్లు తెలిస్తే పిడియాక్ట్ కేసు నమోదు చేస్తామని అన్నారు.. రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని అక్రమం జరిగినట్లు తెలిస్తే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని అన్నారు..గ్రామంలో చెక్ పోస్ట్ పెట్టడం పట్ల ప్రభుత్వ ఆదాయాన్ని దుర్వినియోగం కాకుండా చేస్తున్నా రెవెన్యూ పోలీస్ సిబ్బందికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు






.కార్యక్రమంలో జిపిఓ ఉప్పలయ్య గారు, హెడ్ కానిస్టేబుల్ రాములు గారు , పాల్గొన్నారు..

# చింతకరలో లింక్ రోడ్లకు మరమ్మతులు

**-ప్రారంభించిన జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్**

**జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, ఫిబ్రవరి 27:** భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గ్రామీణ లింక్ రోడ్లకు మరమ్మతు పనులు వేగంగా చేపడుతున్నట్లు జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని చింతకర గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలను అనుసంధానించే ప్రధాన రహదారిపై పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల అనేక గ్రామీణ రహదారులు కోతకు గురై ప్రజలు,ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పంటలను మార్కెట్కు తరలించడంలో ఆటంకాలు కలుగుతున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గ్రామీణాభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామానికి సౌకర్యవంతమైన రవాణా అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాదవ్ విఠల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్,మాజీ సర్పంచ్ పరుశురాం, నాయకులు మెస్రం అంబాజీ రావు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# నిజాలు తెలుసుకోండి లేకపోతే చర్యలు తప్పవు సర్పంచ్ చక్కటి రాజసులోచన

**-గ్రామ అభివృద్ధిని దెబ్బతీసే ప్రచారాలపై ఆవేదన**

**షాబాద్ ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):**-పెద్ద వేడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ రాజసులోచన మాట్లాడుతూ, గ్రామంలో జరిగిన చిన్న చిన్న కారణాలను చూపిస్తూ కొంతమంది తప్పుడు కథనాలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. కొందరు ఇచ్చిన తప్పుడు సమాచారం ఆధారంగా వివరణలు ఇవ్వడం పూర్తిగా తప్పని, ఇలాంటి కథనాలు గ్రామ అభివృద్ధిని కుంటుపరిచే విధంగా ప్రచారం చేయొద్దని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిజాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయవద్దు అని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తున్న తమపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేయడం వెనుక కుట్ర ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి కలదని, వాస్తవాలను పరిశీలించి. గ్రామ సమస్యలపై నేరుగా తమను సంప్రదిస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.



# బలహీనవర్గాలకు సహాయం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అల్వాల్, ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):** ఆర్థికంగా బలహీన వర్గాలకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 1,25 లక్షల ఎల్ఓసి పత్రాన్ని వెంకటాపురం డివిజన్ హనుమాన్ నగర్కు చెందిన లబ్ధిదారులు పద్మజకు అందజేశారు. అనారోగ్యంతో వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న ఆమెకు ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, అనిల్ కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# లింగాపూర్‌కు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన

**లింగాపూర్ ప్రజాదర్బార్ న్యూస్ ఫిబ్రవరి 27** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ రేపు లింగాపూర్ మండలంలో పర్యటించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఆడే సురేష్ నాయక్ తెలిపారు. పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 28న ఉదయం 11:30 గంటలకు లింగాపూర్ మండలంలోని జాముందర్ గ్రామంలో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మారుమూల ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి, పోడు భూముల సమస్యలు, గిరిజనుల సామాజిక--ఆర్థిక స్థితిగతులపై కమిషన్ సభ్యుడు అధ్యయనం చేయనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరై తమ సమస్యలను తెలియజేయాలని కోరారు.



# పది పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులు

**- పెన్నులు పంచిన పర్స వెంకట్ యూత్**

**- ఆనందంలో పలువురు అధికారులు**



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక యూత్ యువత మరో ప్రత్యుత్సాహాన్ని అందించారు, నిరక్షరాస్యత ఎవరు గురు కాకూడదన్న లక్ష్యంతోనే పాటల పోటీలోనే కాదు చదువులకు కూడా బహుమతులు అందజేసే క్రమాన్ని అనపరెడ్డిపల్లి మండల కేంద్రంలో పర్సా వెంకట్ యూత్ పునః ప్రారంభించారు, ఎంతో కీలకమైన పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమైన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పర్స వెంకట్ యూత్ ప్రతి ఒక విద్యార్థికి క్రమం తప్పకుండా పరీక్షల సమయంలో కీలక అవసరమైన పెన్నులు, ప్యాడ్లు, స్కేల్ లాంటి ఇతర ఇతర ముఖ్యమైన వస్తువులను విద్యార్థులకు అందజేశారు, పర్సా వెంకట్ ఏమంటున్నారంటే....!ప్రతి ఒక్క విద్యార్థులకి 10వ తరగతి ఎంతో కీలకమని ఉన్నతపై స్థాయి చదువులకు వెళ్లి విద్యను అభ్యసించాలంటే పదవ తరగతిలో మంచి మార్కులు సంపాదించాలని, తదును అనంతరం పదవ తరగతి మార్కులు లిస్టు విద్యార్థుల భవిష్యత్తు తీరును ప్రతివరణిస్తుందని తెలియజేశారు, అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు పదివేల రూపాయలను ప్రత్యేక బహుమతిగా తన తరఫున అందజేస్తానని విద్యార్థులకు తెలియజేశారు,ఎస్సై విజయసింహా రెడ్డి ప్రశంసవిద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి అత్యధిక మార్కులు సంపాదించి ప్రతి ఒక్కరు గుర్తింపు సాధించాలని ప్రతిఘటనగా వచ్చే మార్కులే విద్యార్థి తల్లిదండ్రులకు పేరును తెచ్చి పెడతాయని ప్రశంసించారు, ఎంఈఓ అభినందనఅన్నపురెడ్డిపల్లి ఎంఈఓ ఆనంద్ కుమార్ ప్రత్యేకంగా విద్యార్థులకు ముఖ్యమైన వస్తువులు పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి ఒక్కరు మెరుగైన మార్కులు సంపాదించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరును ఉన్నత శిఖరాలపై ఉన్నత పాఠశాల పేరును రూపుదాల్చాలని విద్యార్థులను కోరారు, ఎంపీడీవో హర్షతనంపెన్నులు పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి పాల్గొని స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు లాంటి ఇతర ఇతర ముఖ్యమైన పరికరాలు అందజేయటం సంతోషకరంగా ఉందని, మార్చి నెలలో ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా హాజరై మంచి మార్కులు సాధించాలని అభినందించారు, హెడ్మాస్టర్ విజయమే లక్ష్యంహెడ్ మాస్టర్ ఆంగోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెడ్ మాస్టర్ ఆంగోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు, జిల్లా పరిషత్, స్థానిక పరసా వెంకట్ యూత్ అధ్యక్షుడు శివాలయం వైస్ చైర్మన్ గుజ్జ పూర్ణ సమక్షంలో విద్యార్థులను ప్రతి ఒక్కరూ అభినందించడం సంతోషకరంగా ఉందని, విద్యార్థుల ప్రతిభకు స్థానిక పర్సా వెంకట్ యూత్ అండగా ఉండటం విశేషంగా ఉందని ప్రతి ఒక్కరికి ఇలాంటి సహాయాలు చేస్తూ ముందుకు సాగాలని హెడ్ మాస్టర్ అభినందించారు, ఈ కార్యక్రమం లో. ఎంఈఓ ఆనంద్ కుమార్, ఎంపీడీవో మహాలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహారెడ్డి, జడ్పీహెచ్ఎస్,హెడ్ మాస్టర్ అంగోతు వెంకటేశ్వరావు, బిసి . వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్. ఎస్.కె . బురాన్, మాజీ సర్పంచ్ బోడ పద్మ, శివాలయం వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల వెంకట్రావు,మండల కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ సత్యం,పర్స రాము, ఇనప నూరి జమలయ్య, గుగులోత్ సాయి రామ్, లకావత్ రాజు, బాలసాని శ్రీను.. చింతం నరసింహ రావు, చల్ల వెంకటరావు,పోతుగంటి రాంబాబు, మరకాల లక్ష్మారెడ్డి,ఎం లాలు భూక్యా నాగరాజు,గోదా 3వెంకటేశ్వర్లు, సిద్దెల వెంకరేశ్వర్లు, బదుగు ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవి నుంచి నరసయ్యను తొలగించలేదు



**జన్నారం , పిబ్రవరి 27 (ప్రజాదర్బార్** )మంచిర్యాల జిల్లా జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న చిలువేరి నర్సయ్యను అధ్యక్ష పదవి నుంచి తొలగించలేదని అధ్యక్షుడు నరసయ్య స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక వ్యక్తి పనిగట్టుకుని వరుసగా కథనాలు ఇస్తూ సాధారణ ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాడు. అతను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని ఆయన కుటుంబ పరువును తీస్తున్నందున ఆ వ్యక్తిపై పరువు నష్టం దావా వేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. జర్నలిజం పట్ల ఎలాంటి అవగాహన లేని సదరు వ్యక్తి విలేకరుల వ్యక్తిగత సమాచారాన్ని పత్రికల్లో రాస్తూ పబ్బం కదుపుకుంటున్నాడు త్వరలోనే అతని చట్టపరంగా శిక్షించేలా ముందుకు వెళ్లనున్నట్లుగా ఆయన తెలిపారు.

## ఉద్యోగస్తులు తప్పనిసరిగా హెల్త్ స్క్రీనింగ్ టెస్టును చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 27.**జయశంకర్ జిల్లా కలెక్టర్ కార్యాలయములో ఉద్యోగ జేఏసీ పక్షాన ప్రభుత్వ ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కార్యక్రమములో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీసిరిశెట్టి సంకిర్త్, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, టీజీవో అధ్యక్షురాలు అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి, జిల్లా వైద్యాధికారి మధుసూదన్లు హాజరై పర్యవేక్షించడము జరిగినది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు బూరుగు రవి కుమార్ గౌడ్ కార్యదర్శి దశరథ రామ రావు, కార్యదర్శి సునీల్, శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, జిల్లా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని మెడికల్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేపించుకోవడము జరిగినది.

## త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించండి: హన్మకొండ జిల్లా కలెక్టర్/ జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**-ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ ను క్షేత్రస్థాయిలో సందర్శన...**



**హన్మకొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి27:**వేసవి కాలం లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ధర్మసాగర్ లో గల 60 ఎం.ఎల్.డి , 20 ఎం ఎల్ డి నీటి శుద్ధీకరణ కేంద్రాలలో పర్యటించి వరంగల్ మహా నగరానికి మరియు హన్మకొండ జిల్లాలోని గ్రామీణ ఆవాసాలకు తాగునీరు సరఫరా చేసే తీరును పరిశీలించి నిర్వహణ తీరును ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా రా వాటర్ లభ్యత ను గురించి అధికారులను అడుగగా 7.9 టి ఎం సి ల నీరు ఎల్ ఎండి కరీంనగర్ నుండి అందుబాటులో ఉందని, సహజం గా 1 టి ఎం సి నీటి నిల్వలు అందుబాటులో ఉంటే కనీసం 3 నెలల పాటు నగర అవసరాలకు సరిపోతాయని, రిజర్వాయర్ లో గల వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించిన కలెక్టర్ నగర పరిధి లో పునరుద్ధరించడానికి గల అవకాశాలను పరిశీలించాలని జిడబ్ల్యుఎంసి ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. ఇరిగేషన్ ఫేజ్ 3 లో భాగం గా దేవాదుల నుండి ధర్మసాగర్ వచ్చే నీటి సరఫరా తీరును పరిశీలించి అక్కడి నుండి చేరే నీటి పరిమాణాన్ని అడిగి తెలుసుకున్నారు. నగరం లో గల ఫిల్టర్ బెడ్ లలో తాగునీటి సామర్థ్యం, రోజు పంపింగ్ అవుతున్న నీటి పరిమాణం, శుద్ధీకరణ జరుగుతున్న రా వాటర్ తో పాటు నీటి సరఫరా జరుగుతున్న పద్ధతి అడిగి తెలుసుకొని నీటి నాణ్యత ను నిర్ధారించే విధానాలను పరిశీలించి ల్యాబ్ లో ప్రత్యక్షం గా పర్యటించి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ రామాంజనేయులు, ఎన్ ఐ టి మాజీ ప్రొఫెసర్ డా.పాండురంగారావు ఇరిగేషన్ ఈ ఈ మంగీ లాల్ బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యా కమిషన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..

**- పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుమార్..**

**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి27:**టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి" అనే విద్యా కమీషన్ వ్యాఖ్యలపైప్రా=ఋఖూ ఆదిలాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా పీఆర్టీయూ టీఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు.ప్రభుత్వమే ఇవ్వాల్సిన పి.ఆర్.సి, డి.ఏ లు, రిటైర్మెంట్ బకాయిలు వంటి ముఖ్యమైన అంశాలను ప్రస్తావించకుండా కేవలం జీతాలు ఎక్కువని చూపించడం సరైన విశ్లేషణ కాదన్నారు.ముందుగా పి.ఆర్.సి అమలు విషయంలో జరిగిన ఆలస్యాల వల్ల ఉపాధ్యాయులకు రావాల్సిన నిజమైన వేతన ప్రయోజనాలు సమయానికి అందడం లేదు.. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో డి.ఏ లు చెల్లించకపోతే, ఉపాధ్యాయుల వాస్తవ ఆదాయం తగ్గినట్లేనని ,ఇది కాగితం మీద కనిపించకపోయినా కుటుంబాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోందన్నారు.రిటైర్మెంట్ పొందిన ఉపాధ్యాయులు తమ సేవల గుర్తింపుగా పొందాల్సిన గ్రాట్యుటీ, పెన్షన్ బకాయిలు ,ఇవ్వాల్సిన డిఎ లు ఆలస్యమవుతుండటం మరింత బాధాకరం అన్నారు.జీవితాంతం విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించిన ఉపాధ్యాయులకు హక్కులు సమయానికి అందకపోతే అది న్యాయం కాదనీ పేర్కొన్నారు.ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు కాదనీ, ఎన్నికలు, సర్వేలు, పరిపాలనా పనులు ఇవన్నీ కూడా నిర్వర్తిస్తున్నాడనీ తెలిపారు.ఇలాంటి విస్తృత బాధ్యతలు నిర్వర్తిస్తున్న వర్గంపై పూర్తి సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోకుండా "జీతాలు ఎక్కువ" అని చెప్పడం ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందనీ గుర్తు చేశారు.అందుకు స్పష్టంగా కోరే విషయం ఒక్కటేనని.. ముందుగా ప్రభుత్వం పి.ఆర్.సి, డి.ఏలు, రిటైర్మెంట్ అయిన వారి పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లించి, ఉపాధ్యాయుల న్యాయమైన హక్కులను గౌరవించాలనీకోరారు. ఆ తర్వాతే వేతనాలపై సమగ్ర చర్చ జరగాలనీ,బకాయిలు పెండింగ్లో ఉంచి జీతాలు ఎక్కువ అని చెప్పడం అన్యాయం అని అన్నారు.ఈ చర్యను ప్రా=ఋఖ సంఘం పూర్తిగా ఖండిస్తుందన్నారు.

## హత్య కేసులో నిందితునికి 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష...

**- పదివేల రూపాయల జరిమానా...**

**- తీర్పు వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకర్ రావు**

**- పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి 27:**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దేవి బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా 2022 జులై 13 న ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితునికి ఏడేళ్ళ కఠిన కారాగార శిక్షా,10 వేల రూపాయల జరిమానా విధిస్తు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు శుక్రవారం తీర్పును వెలువరించారు. ఈ కేసులో వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంపట్టణంలోని 2022, జూలై 13 వ తేదీన అర్ధరాత్రి 11 గంటల సమయంలో ఎన్టీఆర్ చౌక్ లో గల దేవి బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా రోడ్డుపై విద్యానగర్ కు చెందిన బాధితుడు గుడ్ల సాయికుమార్ కు, నిందితుడు అంబేద్కర్ నగర్ కు చెందిన తోరట్ ప్రీతం కు మధ్యలో గొడవ జరగగా, నిందితుడు తోరట్ ప్రీతం బాధితున్ని పదునైన ఆయుధంతో ఛాతి భాగంలో పొడవుగా బాధితుడు అక్కడికక్కడే సంఘటనా స్థలంలో మరణించారని తెలిపారు.ఈ ఘటనపై మృతుడి తల్లి గుడ్ల స్వాతి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పటి సిఐ పి సురేందర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తిచేసే కోర్టులో చార్జ్ సీటు దాఖలు చేయగా, కోర్టు లైసెన్ అధికారి ఎం గంగా సింగ్ ఆధ్వర్యంలో సిడిఓ ఎ రవీందర్ సింగ్, ఎం అశోక్ లు కోర్టులో 24 మంది సాక్షులను ప్రవేశపెట్టగా, పి పి రహీమ్ సాక్షులను విచారించి నేరము రుజువు చేయించారని పేర్కొన్నారు. వాదనలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు నిందితుని పై నేరాన్ని రుజువు చేసి,అతనికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, పదివేల జరిమానా విధిస్తూ తీర్పు విలువరించారని తెలిపారు. కోర్టులో శిక్ష పడడంలో కృషి చేసిన కోర్టులైజర్ అధికారి,సిడిఓ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై రాయితీని ప్రజలు వినియోగించుకోవాలి

**- అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు**



**అల్వాల్, ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):** ఆస్తి పన్ను రాయితీ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని బకాయిలను క్లియర్ చేసుకుని రాయితీలను పొందాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్లు తెలిపారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను బకాయిలు ఉన్న యజమానులకు అద్భుత అవకాశాన్ని ప్రభుత్వం ప్రకటించిందని, "వన్ టైమ్ సెటిల్మెంట్ " పథకం కింద 2025--2026 ఆర్థిక సంవత్సరానికి వరకు ఉన్న ఆస్తి పన్ను బకాయిలను కేవలం 10 శాతం వడ్డీతో ఒకేసారి చెల్లిస్తే, వడ్డీపై 90 శాతం మాఫీ కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తులన్నింటికీ ఈ పథకం వర్తిస్తుందని, పరిమిత కాలానికి మాత్రమే ఈ రాయితీ అందుబాటులో ఉండగా, మార్చి 31 చివరి తేదీగా నిర్ణయించినట్లు కమిషనర్ వెల్లడించారు. పన్ను చెల్లింపులు అల్వాల్ సర్కిల్ నం.02 సిటిజన్ సర్వీస్ సెంటర్లో, సంబంధిత బిల్ కలెక్టర్ ద్వారా, మీ సేవా కేంద్రాల్లో లేదా ఆన్లైన్ ద్వారా చేయవచ్చని చెప్పారు.

## కొల్తూరులో మురుగు, చెత్త తొలగింపు పనులు ప్రారంభం



**శామీర్ పేట,ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):**మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరులో పేరుకుపోయిన మురుగు, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు శుక్రవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. అవుట్లెట్ కాలువలు పూడుకుపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన మున్సిపల్ చైర్మన్ జాము రవి, వైస్ చైర్మన్ శశిరేఖ, కమిషనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో శుభ్రత పనులు ప్రారంభించారు.కాలువలను నిరంతరం శుభ్రం చేయాలని, ప్రజలు చెత్తను కాలువల్లో వేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గిరిపల్లి రమేష్, జ్యోతి స్వామి, గుండ్లపల్లి మహేశ్వరి, దత్తు గౌడ్, ర్యాకల నీరజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బిక్షపతి, నాయకులు వెంకటేష్, ప్రేమకుమార్, రవి, సాయి కుమార్, మున్సిపల్ డీఈ స్వార్తి, మేనేజర్ ఉషా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిని ఎవ్వరు అడ్డుకోవద్దు

**- ఉపాధిహామీ పనులతో ఎంతో మేలు**

**- పిరంపల్లి సర్పంచ్ గురువరెడ్డి**





**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి27(ప్రజాదర్బార్)**గ్రామాభివృద్ధి ఎవ్వరు అడ్డుకోవద్దని,రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని పిరంపల్లి సర్పంచ్ గురువరెడ్డి అన్నారు.వికారాబాద్ మండలము పిరంపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈ జి ఎస్ 17వ సామాజిక తనిఖీ ఈ నెల 23 నుంచి 26 వరకు జరగగా శుక్రవారం సామాజిక తనిఖీ పై గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పెద్ద మొత్తంలో నిధులు వచ్చాయని అన్నారు.ఉపాధి హామీ కూలీలు చాలా వరకు పనిని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు.అనంతర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహిళ సమైక్య డ్వాక్రా భవన నిర్మాణం ని కొందరు అడ్డుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్న తరుణంలో గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దని చెప్పారు.గ్రామంలోని మహిళలందరికి ఈ భవనం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు.అనంతరం గ్రామంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఒక ఇంటిని గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ వార్డు సభ్యులు కలిసి పరిశీలించారు. గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం దీనిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎవ్వరు కూడా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని అన్నారు.

## ఒకే కాన్పులో ఆవు కు రెండు లేగ దూడలు



**ముధోల్, ఫిబ్రవరి 27(ప్రజా దర్బార్):**ఆవు కు ఒకే కాన్పులో రెండు లేగ దూడలకు జన్మనిచ్చిన అరుదైన సంఘటన నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని వాలేగాంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కదం పెద్ద బాబు అనే పాడి రైతు ఆవు ఉదయం రెండు లేగ దూడలను జన్మనిచ్చింది. లేగ దూడలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాయని ఇలాంటి అరుదైన సంఘటనలు చోటు చేసుకోవడం విశేషమని రైతు తెలిపారు. ఒకే కాన్పులో ఆవు రెండు లేగ దూడలను ప్రసవించిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు లేగ దూడలను చూసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Saturday, February,28,2026

# బాసర ట్రిపుల్ ఐటీ సరికొత్త రికార్డు

## - ప్రతిరోజు 3,238 మంది విద్యార్థులతో స్టడీ అవర్స్

**ముథోల్, ఫిబ్రవరి 27(ప్రజా దర్బార్):**బాసర రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న 'నైట్ స్టడీ అవర్స్' ప్రోగ్రామ్ ఏకంగా మూడు రికార్డు బుక్కుల్లో చోటు సంపాదించింది.రికార్డుల వివరాలు:?పీయూసీ--1, పీయూసీ--2 తరగతులకు చెందిన 3,238 మంది విద్యార్థులు ఒకే సమయంలో క్రమశిక్షణతో స్టడీ అవర్స్‌లో పాల్గొనడం ఈ రికార్డుకు దారితీసింది. ఈ అద్భుతమైన ఫీట్‌ను గుర్తిస్తూ.. ఇంటర్నేషనల్బుక్ ఆఫ్ రికార్డ్స్? వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్? నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అండ్ సంస్థలు ధృవీకరణ పత్రాలను అందజేశాయి.?ప్రోగ్రామ్ ఎలా సాగింది??ప్రతిరోజు రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు అకాడమిక్ బ్లాక్--1 లోని 46 క్లాస్ రూమ్‌లలో ఈ కార్యక్రమం జరుగుతోంది. చదువుకోవడంతో పాటు సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేసుకునేందుకు (డౌట్స్ క్లారిఫికేషన్) ఈ సమయాన్ని కేటాయించారు. గత రెండేళ్లుగా ఈ కార్యక్రమం నిరాఘాటంగా, ఎంతో విజయవంతంగా కొనసాగుతోంది.?అధికారుల హర్షం:?ఈ విజయానికి కృషి చేసిన స్టడీ అవర్స్ ఇన్-ఛార్జ్ డాక్టర్ గుజ్జరి శంకర్ ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓఎస్డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్ ప్రత్యేకంగా అభినందించారు. శంకర్ పర్యవేక్షణలో విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ, సందేహాలను నివృత్తి చేసుకుంటూ అకడమిక్ పరంగా రాణిస్తున్నారు. డాక్టర్ శంకర్ నాయకత్వంలో అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో ఈ రికార్డు సాధ్యమైందని వారు కొనియాడారు. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదలే ఈ స్థాయి గుర్తింపునకు కారణమని వారు పేర్కొన్నారు. ఈ విజయంతో రాజీవ్ గాంధీ విజ్ఞాన



సాంకేతిక విశ్వవిద్యాలయం, బాసర విద్యా రంగంలో మరో మైలురాయిని నెలకొల్పి, భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక విజయాలను సాధించే దిశగా ముందుకు సాగుతోంది.?ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన డీన్ అకాడమిక్స్ శీలం శేఖర్, డీన్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డాక్టర్ విఠల్, డా. జి.నాగరాజు వివిధ విభాగాల అధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి శంకర్ ధన్యవాదాలు తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల నిబద్ధత విద్యాలోకానికి ఆదర్శంగా నిలిచిందని యూనివర్సిటీ వర్గాలు సంతోషం వ్యక్తం చేశాయి.

# నూతన కలెక్టర్ ని కలిసిన దివ్యాంగులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 ( ప్రజా దర్బార్ ):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో నేడు నూతన కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే దివ్యాంగులు జి ల్లాలో వారి సమస్యలు పరిష్కారకోసం కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ కు యోగ క్షేమాలు చెప్పారు.



అలాగే కలెక్టర్ సాను కూలంగా స్పందిస్తూ.. దివ్యాంగుల సమస్యలు తప్పకుండా స్పందిస్తామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షురాలు మిస్సమ్మ, సీనియర్ నాయకు రాలు మంజుల ,మాదమ్మ, రహమది, రజియాబేగం,నాగమ్మ, తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ నీటితో ఆరోగ్య భద్రత

## - గ్రామసభలో ప్రజలకు అవగాహన సదస్సు
## - సర్పంచ్ వార్వల అంజిలయ్య,పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్

**కుల్కచర్ల,ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్)**మిషన్ భగీరథ త్రాగునీరు వినియోగంతో గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కుల్కచర్ల సర్పంచ్ వార్వల అంజిలయ్య,పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మిషన్ భగీరథ జిల్లా బిపిటి సంఘం అధ్యక్షుడు జెట్టిగళ్ళ.వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ త్రాగునీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే శుద్ధి చేసిన త్రాగునీటిని వినియోగించుకోవాలని సూచించారు. శుభ్రమైన నీరు ఆరోగ్యానికి



మేలు చేస్తుందని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తోందని తెలిపారు.ప్రతి కుటుంబం మిషన్ భగీరథ నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడిన మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ జగదీశ్ రెడ్డి

**ప్రజా దర్బార్ /తిరుమలగిరి ఫిబ్రవరి 27 సూర్యాపేట** జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్న విషయం విధితమే.ఈరోజు చైర్మన్ గా శ్రీ సంకేపల్లి రఘునందన్ రెడ్డి బాధ్యతల స్వీకరణోత్సవం సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు,ఎమ్మెల్సీ కోటి రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యేలు డా :గాదరి కిషోర్ కుమార్ గారు, కంచర్ల భూపాల్ రెడ్డి గారు,నల్లమోతు భాస్కర్ రావు గారు,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ గారు, యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి గారు,రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి గారు, గుజ్జ యుగంధర్ రావు గారు నేవూరి ధర్మేందర్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మంత్రుల అవినీతి విశ్వరూపం బట్టబయలైంది.... మున్సిపల్ ఎన్నికల్లో లంచాలు ఇవ్వలేదని రైస్ మిల్లర్ల పైన పడి అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ, పరిపాలన చేస్తుందని, రైతులకు రైతుబంధు వేయకుండా రైతులను మోసం చేస్తుందని, కేరళ ఎన్నికల కోసం తెలంగాణ నుంచి



డబ్బులు పంపాలని ప్రభుత్వం చూస్తుందని,భారత దేశంలోని ఎక్కువ పంటను పండించి రికార్డు సృష్టించిన జిల్లా నల్లగొండ జిల్లాఅని,పదేళ్లలో రైతులకు ఏ ఇబ్బంది రాకుండా కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతులను ఆద ుకున్నారని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధాన్యం కొనుగోలు చేయకుండా, దళారులను దోపిడీదారులకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. రైతుబంధు డబ్బులను ఎగ్గొడుతూ దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి పాపం గడుపుతున్నారని అన్నారు. ప్రజలు మళ్ళీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని, కెసిఆర్ ఉన్నన్ని రోజులు రైతులకు స్వర్ణ యుగమని అన్నదాతలు చాలా సంతోషంగా జీవించారని, ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అరిగోస పడుతున్నారని, యూరియా, కరెంట్, నీళ్ళు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది అని జగదీష్ రెడ్డి గారు విమర్శించారు.

# స్థానికంగా ఉండి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి..!

## - వోడితల సతీష్ కుమార్,మాజీ ఎమ్మెల్యే హుస్నాబాద్
## - అక్కన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులు కృష్ణ నాయక్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**హుస్నాబాద్ ఫిబ్రవరి 27** ప్రజాదర్బార్గ్రామాలలో స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజల అవసరాలను తీర్చాలని నూతనంగా ఎన్నికైన సర్పంచులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ బాబు సూచించారు.అక్కన్నపేట మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణా నాయక్ నుసన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసర సోమరాజు, ప్రధాన కార్యదర్శి రేగొండ సర్పంచ్ ఓనష్ ,కపూర్ నాయక్ తండ సర్పంచ్ మణమ్మ కనుక నాయక్ ,కట్కూరు సర్పంచి బాలరాజు కేశనాయక్ తండా సర్పంచ్ సులోచన దేవన్ నాయక్



, రేగొండ సర్పంచ్ ఒనష్ గారు జనగామ సర్పంచ్ ఈశ్వర్ మల్చేరు తండ సర్పంచ్ మహేందర్ నాయక్ పాల్గొన్నారు

# పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హనుమకొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి26** హనుమకొండలోని ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, వసతుల ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదుల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు వార్షిక పరీక్షలు రాస్తుండగా, కలెక్టర్ ప్రత్యక్షంగా హాల్స్‌లోకి వెళ్లి పరిశీలించారు. పరీక్షల ప్రశాంత నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల భద్రపరిచే గది, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలు తెరవడం వంటి ప్రక్రియలను తనిఖీ చేసి, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.పరీక్షల సమయంలో



ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని డీఐఈఓ, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సుమన్, డిపార్ట్మెంటల్ అధికారి ఆజమ్‌లకు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల ఆరోగ్య అవసరాల కోసం సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి, అవసరమైన సేవలను తక్షణమే అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డి. వెంకటేశం సేవలు చిరస్మరణీయం..

## - మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..
## - ప్రజా దర్బార్, పెద్ద శంకరంపేట్

**పెద్ద శంకరంపేట:** మండల విద్యాభివృద్ధికి మూడు దశాబ్దాలకుపైగా కృషి చేసిన మండల విద్యాధికారి డి. వెంకటేశం సేవలు చిరస్మరణీయమని భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని బాయ్‌కాడికి పద్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 38 సంవత్సరాల పాటు విద్యారంగంలో నిబద్ధతతో సేవలందించిన వెంకటేశంను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరితో సౌమ్యంగా మెలిగి అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిగా ఆయన నిలిచారని భూపాల్ రెడ్డి ప్రశంసించారు. అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్సై



ప్రవీణ్ రెడ్డి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రభుత్వ--ప్రైవేటు పాఠశాలల సిబ్బంది కార్యక్రమానికి హాజరై వెంకటేశంను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో ఘనంగా వీరభద్ర స్వామి రథోత్సవం

## - తరలి వచ్చిన భక్తులు గ్రామ ప్రజలు భక్తజనం



**రాయపోల్ ఫిబ్రవరి 27( ప్రజాదర్బార్):** సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం వడ్డేపల్లిలో రెండు రోజులపాటు జరిగిన వీరభద్రస్వామి కల్యాణోత్సవాలు ముగిశాయి. గురువారం రాత్రి స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం ఉదయం భక్తులు అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు అగ్నిగుండాలను తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఆలయం నుంచి రథోత్సవం గ్రామంలోని ప్రధాన విధులో వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వడ్డేపల్లి పరిసర గ్రామాల నుంచి రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల జాతరలో గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా రాయపోల్ ఎస్సై మానస. ఏఎస్ఐ దేవయ్య పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మౌనిక పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..!

## - జంగపల్లి ఐలయ్య, జిల్లా రజక సంఘం అధ్యక్షులు
## - హుస్నాబాద్ లో రజక సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిరసన

హుస్నాబాద్ ఫిబ్రవరి 27 ప్రజా దర్బార్ హుస్నాబాద్ రజక సంఘము ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీ, చిన్నారి మౌనికపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు జంగాపల్లి ఐలయ్య డిమాండ్ చేశారు.సిద్ధిపేట జిల్లా రజక నాయకులు జంగపెల్లిఐలయ్య హుస్నాబాద్ మండల రజక నాయకులు పున్న. సారయ్యబీసీ సంఘాల నాయకులు మేకల. వీరన్న యాదవ్, పిడిశెట్టి. రాజు, సమ్మయ్య గార్లు మరియు హుస్నాబాద్ పట్టణ రజక యూత్ అధ్యక్షులు. పున్న. రవీందర్ప్రధాన కార్యదర్శి. పున్న రమేష్ ( కపిల్) ఉప అధ్యక్షులు బస్వారాజు. రాజు. కోశాధికారి పున్న. రమేష్ ( డిష్)ప్రచారా కార్యదర్శి. ఉప్పారపెల్లి రాజేష్, సహాయ కార్యదర్శి పున్నచందు, సహా కార్యదర్శి బస్వారాజు.నాగరాజు,కార్యవర్గ




సభ్యులు అంజి,గంపల రమేష్ ,గూడెపు సురేష్ ,వారికోలు అజయ్సంగ రాకేష్ ,మిత్ర శంకర్మరియు రజక సంఘము సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు, అర్బన్ బయోడైవర్సిటీ అభివృద్ధి అంశాలపై వినతిపత్రాలు

**అల్వాల్ ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):**అల్వాల్ సర్కిల్, తుర్కపల్లి డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్, 190, 191డివిజన్ ల ఇన్‌చార్జ్ రాజ్ జేతేందర్ నాథ్ శుక్రవారం ఐఏఎస్ అధికారులు ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ లను కలిసి డివిజన్ లలో వివిధ సమస్యలు, అర్బన్ బయోడైవర్సిటీ అభివృద్ధి అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి పనులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని రాజ్ జితేంద్రనాథ్ తెలిపారు. అలాగే తుర్కపల్లి ఎస్సీ బస్తీలో కొనసాగుతున్న యూజీడీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజ్) పనులను హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి మేనేజర్ సృజయ్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఆనంద్, రమేష్, రాము, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మను దర్శించుకున్న హన్మకొండ నూతన కలెక్టర్

## - చాహత్ బాజ్పాయ్ కి మహా ఆశీర్వచనం నిర్వహించిన పండితులు

హన్మకొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి27:వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్పాయ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కి ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్త బింగి సతీష్లు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గోవులకు గ్రాసం పెట్టి, ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో ప్రదక్షిణ చేసి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఆర్.డి.ఓ రమేష్ రాథోడ్, తహశీల్దార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## - శిక్షణ పూర్తి చేసుకున్న 'కృషి సఖి'లకు ధృవీకరణ పత్రాల పంపిణీ
## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్, ప్రతినిధి)**ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద ఎంపిక చేసిన ఐకేపీ మహిళలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రసాయనాలతో కూడిన సాగు కంటే, శాశ్వత ప్రాతిపదికన సేంద్రియ పద్ధతులు పాటించడం వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు. ఆర్గానిక్ పంటల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా నిలుస్తున్నాయని చెప్పారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేసేందుకు 15 క్లస్టర్లను ఎంపిక చేశామని, ప్రతి క్లస్టర్ నుండి ఇద్దరు ఐకేపీ మహిళలను 'కృషి సఖి'లుగా ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. శిక్షణ పొందిన మహిళలు గ్రామాల్లోని రైతులకు సేంద్రియ సాగు విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా వారిని ప్రోత్సహించాలని కోరారు. అలాగే, జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు వీలుగా ఒక ప్రత్యేక షాపును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను సంస్థ ప్రతినిధులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 'కృషి సఖి' మహిళలకు కలెక్టర్ ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, అరణ్య సంస్థ ప్రతినిధులు పద్మ, నర్సయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, అధికారులు, సిబ్బంది, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## - వరంగల్ ఎంపీ కడియం కావ్య తో వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో ప్రజాదర్బార్ ఫిబ్రవరి26** :వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్ ఉ టీ, ఆర్ ఉ బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీ, కలెక్టర్ లకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. 24 అంతస్తుల భవనంలోని వివిధ అంతస్తుల్లో జరుగుతున్న పనులను ఎంపీ, కలెక్టర్లు స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ సేవలు, బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ, విద్యుత్ సరఫరా, నీటి పైప్‌లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ బంకర్లు, ఓపీ, ఐపీ విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు తదితర పనులను పరిశీలించారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందించాలనే లక్ష్యంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, త్వరలోనే వైద్య సేవలు ప్రారంభం కానున్నాయని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ హరీష్ చంద్ర రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ రఘునాధస్వామి, డాక్టర్ మధుకర్ యాదవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇల్లు

## కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహార్



**హాలియా (ప్రతినిధి) ఫిబ్రవరి 27(ప్రజాదర్బార్):**-ఇల్లు లేని నిరుపేదకు ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇల్లు అని కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహార్ అన్నారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డులో ఓర్స్ ధనలక్ష్మి కి మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఎనిమిదో వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహార్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిదులుగా హాజరై భూమి పూజ చేసి గృహనిర్మాణ పనిని ప్రారంభి ంచడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనముల రేవంత్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ పేదలకు మహిళలకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు, కావున అర్హత గల ప్రతి ఒక్కరు ఇట్టి ప్రభుత్వ సంక్షేమపథకాలను వినియోగించుకోవాలని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గౌహర్ జబీన్ మజహార్ అన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తో మాట్లాడి 8 వ వార్డులో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. తదనంతరం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారుకు మంజూరు పత్రం ఇవ్వడంతో పాటుగా మూడు నెలలలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, కౌన్సిలర్ గౌరవ సలహాదారు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహియుద్దీన్, నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు అన్వరుద్దీన్, హాలియా కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, 8 వ వార్డు ఆఫీసర్ వెంకన్న మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనదారులు నాణ్యమైన హెల్మెట్ ధరించాలి

## - మద్దూరు ఎస్ ఐ విజయ్ కుమార్



**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ ఫిబ్రవరి 27 (ప్రజా దర్బార్)మద్దూరు:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఞూా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ నష్టాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన 'ూతీతీఅజవ ూశ్రీఅజవ' కార్యక్రమంలో భాగంగా మద్దూరు టౌన్‌లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు మరియు హెల్మెట్ వినియోగంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో తలకు గాయాలు తగిలి ప్రాణాలను రక్షించుకోవచ్చని చెప్పారు. వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం అంతే ముఖ్యమని సూచించారు. అలాగే, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు, వాహనదారులు పాల్గొన్నారు.

# మర్పల్లి మండల కేంద్రంలో ముమ్మరంగా సాగుతున్న రోడ్డు విస్తరణ పనులు




**మర్పల్లి ఫిబ్రవరి 27. ప్రజా దర్బార్.** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మర్పల్లి పాత బస్టాండ్ వద్ద గల జిల్లా పరిషత్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాల వద్ద నుండి ఇండియన్ గ్యాస్ కంపెనీ వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం ఇటీవల తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ ప్రభుత్వం నుండి 14 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించారు. ప్రస్తుతం రోడ్డు పక్కల జెసిబి లతో కాలువలు తవ్వి సిమెంటు, కంకర, ఇనుప చూవ్వలతో కలిపి మురుగు కాలువలు నిర్మిస్తున్నారు. ఈ రోడ్డుకు ఇరు ప్రక్కల మురుగు కాలువలు నిర్మించిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రస్తుతం ఉన్న రోడ్డు మధ్యలో నుంచి ఇరు ప్రక్కల 50 ఫీట్ల స్థలాన్ని అధికారులు కేటాయించారు. కానీ వ్యాపారస్తులు 50 ఫీట్లు వెడల్పు తీసుకుంటే తమ దుకాణాలు పీల్చివేయాల్సి వస్తుందని అధికారులకు తెలపడంతో స్థానిక నాయకులు స్పందించి ఎరుపక్కల 10 ఫీట్ల స్థలాన్ని తక్కువ చేయించారు. ఈరోజు పక్కన ఉన్న దుకాణదారులు రోడ్డు విస్తరణ పనులకు సహకరిస్తూ తమ తమ దుకాణాల ముందు ఉన్న రేకులను కొంతమంది వ్యాపారస్తులు తీసి వేయించుకున్నారు. డబుల్ రోడ్డు పనులు పూర్తయితే మర్పల్లి మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాల ప్రజలకు కూడా రవాణా సౌకర్యం మెరుగవుతుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

# రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం లో ఫినాయిల్ తయారీలో శిక్షణ

## - ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు.




**భద్రాచలం ఆర్ సి.ఫిబ్రవరి 27 ప్రజా దర్బార్ ప్రతినిధి.** చర్ల మండల కేంద్రం లోని స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం లో శుక్రవారం రాహుల్ హై స్కూల్ విద్యార్థులకు కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (జ౯ాఖీ) 141 బెటాలియన్ వారి సివిక్ యాక్షన్ ప్రోగ్రాం లో భాగంగా కమాండెంట్ రితీష్ కుమార్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ మనీష్ కుమార్ ఆధ్వర్యం లో రాహుల్ విద్యార్థులకు ఫినాయిల్ తయారీ శిక్షణా కార్యక్రమాన్ని కళాభవన్ లో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లోఅతి తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఫినాయిల్ తయారు చేసే విధానాన్ని నిపుణులు ప్రత్యక్షంగా వివరించారు. వైట్ ఫినాయిల్ తయారీకి కావాల్సిన రసాయనాలను,నాణ్యతను పెంచే పద్ధతులు మరియు మార్కెటింగ్ నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సిఆర్పిఎఫ్ అధికారులు మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ కేవలం భద్రతకే పరిమితం కాకుండా, ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఇలాంటి సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌లను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వారు ఈ శిక్షణ కార్యక్రమానికి సహకారం అందించడం పట్ల ప్రిన్సిపాల్ వర్మరాజు కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు,శిక్షకులు శంకర రావు ,రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం డైరక్టర్ కొసరాజు హరిచరణ్,ఉపాధ్యాయులు బిట్రగుంట క్రాంతి కుమార్, యస్కే ఉస్మాన్, శెట్టి సునీత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తాం

## - మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్



**నర్సంపేట (ప్రజాదర్బార్)27 ఫిబ్రవరి** :వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తాం అని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, 8వ వార్డు కౌన్సిలర్ దొంగల రజిత, 23వ వార్డు కౌన్సిలర్ వేల్పుల శ్రీలత లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 7, 8, 23వ వార్డులో పర్యటించి వార్డుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పార్టీలకు అతీతంగా వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా ఉన్నటువంటి మురుగునీటి కాలువలను నిర్మించి వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సీసీ రోడ్ల నిర్మాణము చేసి పారిశుధ్య సమస్య లేకుండా నిరంతరము వార్డులో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల ప్రసన్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఆఫీసర్లు, వార్డు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌ల సన్మానం



**చేవెళ్ల, ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):** మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సోనియా, వైస్ చైర్మన్ రాజు లకు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లోని రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్‌లోని అంజనాదేవి గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సోనియా, వైస్ చైర్మన్ రాజు సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పామెన భీమ్ భరత్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, మాజీ జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో శానిటేషన్ పనులు



**చేవెళ్ల, ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):** పరిశుభ్రత పరిరక్షణలో ప్రజల సహకారం అవసరమని ఏఈ చంద్రకాంత్ సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం శానిటేషన్ పనులు చేపట్టారు. కాలనీలో కొంతకాలంగా పేరుకుపోయిన చెత్త, మురుగు నీటి నిల్వలతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను సిబ్బంది తొలగించి, మురుగు కాలువలను శుభ్రపరిచి నిల్వ నీటిని బయటకు పంపించారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా ఫాగింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ చంద్రకాంత్ మాట్లాడుతూ కాలనీలో స్వచ్ఛతను కాపాడేందుకు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, తడి--పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. శానిటేషన్ పనులతో కాలనీలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సివరేజ్ పైప్ లైన్ పనుల పరిశీలన



**అల్వాల్, ఫిబ్రవరి 27 (ప్రజాదర్బార్):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని భీమ్ రావు నగర్ లో శుక్రవారం జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. అక్కడ కొనసాగుతున్న కాలువ (సీవర్) లైన్ పనులను పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి మేనేజర్ చారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, పురోగతి స్థితి, సాంకేతిక ప్రమాణాల అమలు తదితర అంశాలను సమీక్షించారు. భవిష్యత్తులో లీకేజీలు, బ్లాకేజీలు,నీరు నిల్వ వంటి సమస్యలు తలెత్తకుండా అత్యున్నత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కోరారు. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం మరియు పర్యావరణ రక్షణకుసరైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అత్యంత కీలకమని పేర్కొన్నారు. పనులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. స్థానిక నివాసితులు పనులను ప్రత్యక్షంగా పరిశీలించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి తీసుకుంటున్న చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, ఇమ్రాన్, గిరి, ప్రశాంత్, హరేందర్ రావు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com